RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :283 ఆదివారం , ఫిబ్రవరి 08, 2026, పేజీలు -20 వెల :5/-

## మేడారం హుండీల లెక్కింపు మూడవ రోజు ఏకంగా 2 కోట్లు!



**తెలంగాణ పత్రిక ప్రతినిధి** మూడవ రోజు కొనసాగిన మేడారం జాతర హుండీల లెక్కింపు. మూడవ రోజు 140 హుండీల లెక్కింపులో రూ.2, 01,21,440 ఆదాయం.విదేశీ కరెన్సీ మార్పిడి ద్వారా అదనంగా రూ. 71,283. ఇప్పటి వరకూ మొత్తం ఆదాయం రూ. 8.06 కోట్లు. జాతర కోసం మొత్తం 828 హుండీలు ఏర్పాటు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

## వికారాబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు

- మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే
- అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం
- దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో - మిగతా2లో

# హుస్నాబాద్ అభివృద్ధి పక్కా ప్రణాళిక

## మున్సిపల్ ప్రచారంలో మంత్రి పొన్నం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ 3, 4, 15, 16 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు - మిగతా2లో

# కాంగ్రెస్ రెండున్నరేళ్లలో అభివృద్ధి శూన్యం

## గజ్వేల్ ప్రచారంలో మాజీమంత్రి హరీష్ రావు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. రెండున్నరేళ్లలో గజ్వేల్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఫైర్ అయ్యారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో - మిగతా2లో

## హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి

మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు






## పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ - మిగతా2లో

## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

### రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లి -మిగతా2లో

## ఔటర్ బయట వరకు హైడ్రాను విస్తరించాలి

### ఫోన్‌ఇన్ కార్యక్రమంలో పలువురు వినతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రభుత్వ స్థలాలు, నీటి వనరుల పరిరక్షణ కోసం హైడ్రా పరిధిని ఔటర్ రింగురోడ్డు బయట కూడా విస్తరించాలని పలువురు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. హైడ్రా కార్యాలయంలో -మిగతా2లో

## ట్రాఫిక్ మార్షల్స్ కు రూ 1లక్ష ప్రమాద బీమా

### సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీసులు కీలక -మిగతా2లో

## 60 సీట్లున్న బస్సులో 100 మంది ఎక్కితే గొడవలు కావా

- జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్న జగ్గారెడ్డి
- ఉచిత బస్సు పథకం పై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామనిటీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. అయితే ఉచిత -మిగతా12లో

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

### కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమిత్తం శనివారం నాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ -మిగతా2లో



## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పంచాయితీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని, మెజార్టీ సీట్లను కాంగరెస్ గెలుచుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల -మిగతా12లో

# కాంగ్రెస్‌ను గెలిపించండి: కడియం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం స్టేషన్ ఘన్‌పూర్‌లో మున్సిపల్ ఎన్నికల్లో 16, 17, 18వ వార్డు కౌన్సిలర్లుగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు.

## హుస్నాబాద్ అభివృద్ధి పక్కా ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ.. తనను ఒకసారి ఎంపీగా ఎన్నుకుని పంపితే.. తెలంగాణ కోసం గొడవపడి ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన వ్యక్తిగా ముఖ్యమంత్రి ప్రశంసిస్తున్నారని చెప్పారు. ఈ ఊరు ముఖం తెలియని వ్యక్తి కూడా ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'నేను శాసన సభ్యుడిని నన్ను రారా, పోరా అంటున్నారు.. బిడ్డా! పొలిమేర కూడా దాటనివ్వను' అని పొన్నం హెచ్చరించారు. హుస్నాబాద్ అభివృద్ధిపై చర్చకు రావాలని ప్రత్యర్థులకు మంత్రి పొన్నం సవాల్ విసిరారు. సిద్దిపేట, వరంగల్‌ను మించి హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. పదేళ్ల క్రితం తమ హయాంలోనే శాతవాహన యూనివర్సిటీ వచ్చిందని.. మళ్లీ పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంజినీరింగ్, లా కాలేజీలు వచ్చాయని పేర్కొన్నారు. హుస్నాబాద్‌కు కరీంనగర్‌తో తల్లి పేగు సంబంధం ఉందని, దానిని బలవంతంగా సిద్దిపేటలో కలిపారని విమర్శించారు. నాడు సీఎం పీసీసీ హోదాలో హుస్నాబాద్‌ను మళ్లీ కరీంనగర్ లో కలుపుతామని చెప్పారని, ఆ బాధ్యత తనదేనని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారని, కుర్చీలు వేసుకుని ఆ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. ఏడాది క్రితం హుస్నాబాద్‌కు వచ్చినవారు ఇప్పుడు చూస్తే 'ఇది మా హుస్నాబాదేనా' అనేలా మార్పు తెచ్చామని మంత్రి చెప్పారు. హుస్నాబాద్ అభివృద్ధి కావాలనుకునే వారు. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ప్రభాకర్ కోరారు.

## కాంగ్రెస్ రెండున్నరేళ్లలో అభివృద్ధి శూన్యం

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, బీజేపీల పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే గజ్వేల్‌ని అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. నిన్న ఓ బీజేపీ ఎంపీ గజ్వేల్‌కు వచ్చి కేసీఆర్ హయాంలో రూ.50వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని.. మిషన్ కాకతీయ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక గజ్వేల్‌లో భూముల ధరలు పెరిగాయని.. కానీ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బంగారం ధర పెరిగి, భూముల ధరలు పడిపోయాయని ఎద్దేవా చేశారు. మొత్తం తెలంగాణను కేసీఆర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని.. రెండేళ్ల పాలనలో రేవంత్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.కేసీఆర్ హయాంలో కట్టిన బిల్డింగ్‌లకు రేవంత్‌రెడ్డి ఇప్పుడు రిబ్బన్ కటింగ్‌లు చేస్తున్నారని, బీఆర్ఎస్ ఇచ్చిన పథకాలనే ప్రారంభించారని హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం పాల ధరలు, జీఎస్టీలు పెంచింది తప్ప.. చేసిందేమీలేదని విమర్శించారు. ఎన్నికలు వస్తే పైసలు బాగా పంచుతారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజా సమస్యలను తాను పరిష్కరించానని.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఏమీ చేయలేదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరెన్ని పైసలిచ్చినా, కాళ్లు మొక్కినా సరే.. బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓటువేయాలని ఈ సందర్భంగా హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

## ఔటర్ బయట వరకు హైడ్రాను విస్తరించాలి

-మొదటిపేజీ తరువాయి

హైడ్రా కార్యాలయంలో తొలిసారి నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి గంట వ్యవధిలో 36 మంది ఫోన్ చేసి భూ ఆక్రమణలు, నీటి వనరులు కలుషితమవుతున్న తీరును వివరించారు. భూ ఆక్రమణదారులను ఉపేక్షించవద్దని హైడ్రాను కోరారు. తమ ప్రాంతాల్లో ఉన్న చెరువుల్లో మురుగు చేరుతోందని, దుర్గంధభరిత వాతావరణంలో అవస్థలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయని, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి నడక దారి లేకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దుండిగల్ మున్సిపాలిటీలోని గాగిలాపూర్‌లో రహదారులను ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని తెలిపారు. ప్రగతినగర్ వద్ద ఓ పార్కులో ఆలయం నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని, నాగిరెడ్డి కుంటలోకి మురుగు చేరకుండా చేపట్టిన డైవర్షన్ కాలువ నిర్మాణ పనులు ఆగిపోయాయని, మాదాపూర్‌లోని సున్నం చెరువు వద్ద పేరుకు వంద అడుగుల రహదారి ఉన్నా.. మొత్తం నీటి ట్యాంకర్లతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆయా ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా కమిషనర్.. వారం వ్యవధిలో సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడత 6 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే 14 చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

-మొదటిపేజీ తరువాయి

ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన -ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజక వర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి.

# పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు

-మొదటిపేజీ తరువాయి

పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళు లర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ .. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిండని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. భవనాలు, ఆస్పత్రి, కులసంఘాల భవనాలకు రూ.500 కోట్లు ఇచ్చామని తెలిపారు.42వేల మందికి ఆసరా పెన్షన్లు, 70 వేల మందికి రైతుబంధు, 14వేల మందికి రైతుబీమా ఇచ్చామని పేర్కొన్నారు. 15 వేల మందికి కల్యాణ లక్ష్మి, 30 వేల మందికి కేసీఆర్ కిట్లు అందించామని చెప్పారు. ఆ నిధులు అన్నీ కేసీఆర్ ఇచ్చిందని.. పోచారం పీకిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్లాక ఒక్క రూపాయి కూడా పోచారం తీసుకురాలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీ మనిషే, ఆయన కప్పుకున్న ముసుగు తొలగించి చూడాలని కేటీఆర్ ప్రజలను కోరారు.

# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు.

## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

-మొదటిపేజీ తరువాయి

నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు.

## ట్రాఫిక్ మార్షల్స్ కు రూ1 లక్ష ప్రమాద బీమా

-మొదటిపేజీ తరువాయి

సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, స్కోర్ 10 సంస్థ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్/బీమా సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. సైబరాబాద్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ మార్షల్స్ కు ఇన్సూరెన్స్ కార్డులను సీపీ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్ పోలీసు లతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వారికి చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపు కల్పించామ న్నారు. ట్రాఫిక్ లో విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్కు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించాలానే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామ న్నారు. బీమాతో పాటు మార్షల్స్ కు ప్రాథమిక చట్టపరమైన అంశాలు, 'నో హాంకింగ్' వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. స్కోర్ 10 చైర్మన్ నారాయణ స్వరూప్ మాట్లాడుతూ.. సైబరాబాద్ ట్రాఫిక్ మార్షల్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ రక్షణకు తమ సంస్థ స్కోర్ 10 తరుపున బీమా సౌకర్యం కల్పించడం సంతోషమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతను కాపాడడంలో ట్రాఫిక్ మార్షల్స్ పోలీస్ సిబ్బందితో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు.

# సమస్యల వలయంలో 'సమాచార హక్కు'

**- జిల్లాలో అధికారులు బేఖాతరు!**

కామారెడ్డి, ఫిబ్రవరి 07 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )

ప్రజల చేతుల్లో ఒక 'వజ్రాయుధం'లా భావించే సమాచార హక్కు చట్టం నేడు జిల్లాలో తన ఉనికిని కోల్పోతోంది. పారదర్శకమైన పాలనే లక్ష్యంగా అట్టహాసంగా ప్రారంభమైన ఈ చట్టం, ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం కారణంగా అటకెక్కుతోంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి కార్యాలయాల వరకు అడిగిన సమాచారం ఇవ్వకుండా దాటవేయడం ఇప్పుడు ఒక పరిపాటిగా మారింది.

**నిర్వీర్యం అవుతున్న లక్ష్యం**

సమాచార కమిషనర్ లు జిల్లాకి వచ్చిన తొలినాళ్లలో హంగామా చేసిన యంత్రాంగం, ఇప్పుడు ఆ ఉత్సాహాన్ని పూర్తిగా విస్మరించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏం జరుగుతుందో తెలుసుకునే హక్కు సామాన్యుడికి ఉన్నప్పటికీ, అధికారులు మాత్రం సమాచారాన్ని గోప్యంగా ఉంచడానికే మొగ్గు చూపుతున్నారు. నిబంధనల ప్రకారం 30 రోజుల్లోగా ఇవ్వాల్సిన సమాచారాన్ని నెలల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు. ఏదో ఒక సమాచారం ఇచ్చామన్నట్టుగా అరకొర వివరాలతో దరఖాస్తుదారులను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఉన్నతాధికారుల ఈ విషయంలో పూర్తిగా పర్యవేక్షణ కరువు పెరిగింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. సకాలంలో సమాచారం ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు వెనకడుగు వేస్తుండటంతో, కింది స్థాయి సిబ్బందికి భయం లేకుండా పోయింది. దీంతో ఆర్.టి.ఐ కార్యకర్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. "చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే దాని గొంతు నొక్కుతున్నారు. గ్రామ పంచాయతీల నుంచి కలెక్టరేట్ వరకు అదే పరిస్థితి. అప్పీళ్లకు వెళ్లినా ఫలితం ఉండటం లేదు." ఐలేని రాజు సామాజిక కార్యకర్త తెలిపారు.

**మార్పు వచ్చేనా?**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల జవాబుదారీతనాన్ని పెంచే ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు జరిగేలా చూడాలని జిల్లా వాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఈ 'వజ్రాయుధం' కేవలం కాగితాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది.




# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం.

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.**

**- ఈ నెల 9 నుండి ఆన్లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7



సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026–28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియను న్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్http://ipr.telangana.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# 17వ వార్డు అభివృద్ధికై ఆశీర్వదించండి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గొల్లపల్లి వీరాచారి

కోదాడ : ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక)

17వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గొల్లపల్లి వీరాచారి 17వ వార్డులో గడపగడప ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సమస్యలకై నిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని. నూతన రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు, వాటి మరమ్మతులు చేయడం. వీధిలైట్ల మధ్య నిత్యం పర్యవేక్షణ, మన వార్డులో వృద్ధులకు వితంతువులకు పెన్షన్, అలాగే ఇండ్లు రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ప్రతి ప్రభుత్వ పథకాల అమలుకు నిత్యం మీ వెంటే నేనుంటా మన వార్డు అభివృద్ధికి ముందుండి అభివృద్ధి చేస్తానని ఒక్కసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గొల్లపల్లి వీరాచారి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# చండూరు 7వ వార్డులో గులాబీ జోష్..

చండూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7



మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం హోరెత్తింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తాడిశెట్టి నందిని సంతోష్, మద్దతుగా గులాబీ శ్రేణులు భారీగా కదలిరావడంతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాకతో అక్కడ ఉన్న ప్రచార బీఆర్ఎస్ కార్యకర్తల్లో, అభిమానుల్లో నూతనోత్సాహం వెల్లి విరిసింది. నాయకులంతకలిసి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మరోవైపు, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న సంపూర్ణ సహకారం, అండదండలతో అభ్యర్థి తాడి శెట్టి నందిని సంతోష్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. వార్డు ప్రజల నుండి వస్తున్న విశేష స్పందన, ముఖ్య నాయకుల మద్దతు చూస్తుంటే ఈ ఎన్నికల్లో 7వ వార్డు నుంచి గెలుపు ఖాయమని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# 16వ వార్డు సమస్యల పై ముందుంటా కౌన్సిలర్ అభ్యర్థి షేక్ కరిముల్లా బాబా

**- ప్రతి ఆరు నెలలకు ఒకసారి వార్డులో ఉచిత హెల్త్ క్యాంపు**

**- ప్రతి ఆడబిడ్డ పెళ్లి కి 5116-/రూపాయలు షేక్ కరీముల్లా బాబా పెళ్లి కానుక**


కోదాడ ; ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక)

వార్డు అభివృద్ధికి ముందుంటా పిలిస్తే పలికే మీ మనిషిగా నన్ను ఆశీర్వదించి కోదాడ మున్సిపాలిటీ 16 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థిగా మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని అభ్యర్థిసున్నాను. సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి మాట్లాడుతూ.వార్డు ప్రజల సేవకై కృషి చేస్తానని ప్రతి ఇంటి గడపగడప ఎన్నికల ప్రచారంలో ప్రతి 6, నెలలకు ఒకసారి వార్డులో ఉచితముగా హెల్త్ క్యాంపు, వార్డులో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన కొత్త కాలువ ఏర్పాటు, రోడ్డు మరువత్తులు మరియు సిసి రోడ్ల నిర్మాణం, పాత వీధి దీపాల మరువత్తులు కొత్త వీధి దీపాల ఏర్పాటు, 16,వ వార్డులో ఉన్న ప్రతి ఆడబిడ్డలందరికీ పెళ్లి కానుకగా కరిముల్లా బాబా 5116-/రూపాయల పెళ్లి కానుక, ఎల్లప్పుడు వార్డు ప్రజలందరికీ అందుబాటులో మీ తమ్ముడిగా బిడ్డగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని. ఈ ఒక్కసారి ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికై మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి షేక్ కరీముల్లా బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు నాయకులు పెద్దలు తదితరులు మహిళలు యువకులు పాల్గొన్నారు.



# లక్ష్మీపూర్ గ్రామంలో దారుణ హత్య

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 7




జగిత్యాల రూరల్ మండల్ లక్ష్మీ పూర్ గ్రామంలో ఉదయం దారుణమైన హత్య వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్యపై అనుమానంతో ఓ భర్త కిరాతకుడిగా మారాడు. ఆమె పై అత్యంత పాశవికంగా గొంతు కోసి గొడ్డలితో శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా నరికి చంపిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సంగారెడ్డి కల్వకుంట ఏడో వాడు అభివృద్ధి నా లక్ష్యం మొగుళ్ల వంశీ యాదవ్

సంగారెడ్డి ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల్లో వివరణ కోరగా ఏడవ వార్డు అభ్యర్థి అయినటువంటి మొగుళ్ళ వంశీ యాదవ్. ముందంజలో దూసుకు వెళ్తున్నారు. జగ్గారెడ్డి సాయంతో చేతి గుర్తు ఓటు వేయాలని ప్రతి ఇంటింటా తిరిగి ఓటు వేయాలని వేడుకుంటున్నా సమయం వృధా చేయకుండా, ఉదయం పూట సాయంత్రం పూట రెండు పూటలు కాలనీవాసులను తిరుగుతూ చేతి గుర్తుకు ఓటేసి 7వ వార్డు అభ్యర్థిగా నన్ను గెలిపించాలని ఆయన వేడుకుంటున్నారు. అలాంటప్పుడు ప్రతి విషయంలోనూ నేను వెనుకకు రాను కాబట్టి మా ముందున్నటువంటి జగ్గారెడ్డి సంగారెడ్డికి అధిపతిగా ఉన్నటువంటి ఆయన వెనుకడుగు వేయడు కాబట్టి, మేము కూడా వెనుకడుగు వేసే పరిస్థితి ఉండదని వంశీ యాదవ్ తెలియజేశారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా ఆలుమగలు కలిసి మరియు ఊర్వసులందరు కలిసి ప్రచారం నిర్వహించడం అభినందనీయం.ఎట్టి పరిస్థితుల్లోనూ మెజార్టీతో గెలిచి అందరికీ మంచి చేయాలని కోరిక నాకు ఉందని ఆయన తెలపడం జరిగినది. మంచితనం, మానవత్వం, ఉన్నటువంటి ప్రజా ఆదరణ పొందిన వంశీ యాదవ్ ను అందరూ కోరుకొని ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ నుంచి అధిక మెజార్టీతో గెలిపించాలని నా యొక్క కోరిక. అలాంటప్పుడు నిరంతరం నీకోసమే కష్టపడుతూ ఇలాంటి పనులున్నా చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ప్రతి వార్డులో సీసీ రోడ్లు ప్రతి గల్లీలో డ్రైనేజీ సమస్యలను తీర్చేందుకే ముందుకు వస్తున్నానని ఆయన తెలియ జేశారు. యువకుడైనటువంటి వంశీ యాదవ్ పనిలో సత్తా ఉన్నా ప్రజల్లో ఆదరణ ఉన్న గెలిపించి తీరుతాయి నా యొక్క సత్తా ఏంటో చూపిస్తానని అందరి ముందు ఒట్టేసి చెబుతున్నాడు. ప్రజలు కూడా సత్తా ఉన్న యువకుడ్ని ఎన్నుకొని పనులు చేయించుకోవాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని ఏడో వాడు నుంచి వంశి యాదవ్ ను గెలిపించి రికార్డు సృష్టించాలని ప్రజలు కోరుతున్నారు.



# 8 వార్డుకు గడప గడపకు ప్రచారం

**- కాంగ్రెస్ అభ్యర్థి భూతరాజు దశరథ**



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 7

మన 8వ వార్డు అభివృద్ధి కోసం, మీ సేవ కోసం.. మీ ఇంటి ఆడబిడ్డగా నేను మీ ముందుకు వస్తున్న పార్టీ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి భూతరాజు దశరథవార్డులో ఉన్న సమస్యలు నాకు తెలుసు. వాటిని పరిష్కరించే చిత్తశుద్ధి నాకు ఉంది. మున్సిపాలిటీలో మన వార్డు బలంగా వినిపించడానికి, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించడానికి సిద్ధంగా ఉన్నాను. నా విన్నపం వార్డు రూపురేఖలు మార్చే బాధ్యత నాది. మీ ఓటు కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, మన వార్డు భవిష్యత్తుకు పునాది. ఎన్నికల తేదీ వచ్చే ఫిబ్రవరి 11 నాడు జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో.. మీ అమూల్యమైన ఓటును చెయ్యి గుర్తు పై వేసి, నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మీ సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..

# యువజన సంఘాల అధ్యక్షుడిగా రేగుల కార్తీక్

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన యువజన సంఘాల సమావేశంలో రేగుల కార్తీక్‌ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడు రేగుల కార్తీక్ మాట్లాడుతూ యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేసి యువతకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. గ్రామంలో క్రీడలు, సేవా కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టి యువతను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు, యువకులు పాల్గొని కార్తీక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన అధ్యక్షుడిని సర్పంచ్ ఎంరాజు, మాజీ అధ్యక్షుడు ఉప్పల అమరేందర్, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మామిడి సంజీమ్, కునబోయిన భాగ్యలక్ష్మి బాలరాజు, ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, వార్డు సభ్యులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారంలో కోడి శ్రీనివాసులు 6 వార్డు

చండూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7



చండూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కోడి శ్రీనివాసులు గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కోడి శ్రీనివాసులు, మాట్లాడుతూ తనకు కౌన్సిలర్ అభ్యర్థి గా ఒక్కసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్టీ గెలిపించాలని కోరారు.కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొనా అదేవిధంగా కాలనీ వాసులకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ సంక్షేను ఫలాలు ఆరు పేద ప్రజలకు అందిస్తానన్నారు. కాలనీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమం కాలనీ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

- 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మల్లేపల్లి జగన్



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 07

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మల్లేపల్లి జగన్ వార్డులో పర్యటించారు. ఈసారి తనకు గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. 11వ వార్డు విద్యానగర్ లో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి తనకు అవకాశం ఇస్తే విద్యానగర్ అభివృద్ధి చేస్తానని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు, తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విద్యానగర్ కాలనీ వాసులకు మల్లేపల్లి జగన్ కోరారు.

## కల్వకుర్తి ఏడవ వార్డులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు ప్రచారం



తెలంగాణ పత్రిక కల్వకుర్తి (నియోజకవర్గం) ఫిబ్రవరి 07

కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 7 వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి నేరటి ఇందు మల్లేష్ తరపున బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కల్వకుర్తి మున్సిపాలిటీ ఇంచార్జ్ జూపల్లి భాస్కరరావు ప్రచారాన్ని నిర్వహించారు. 7వ వార్డు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే నేరటి ఇందుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరారు. కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ ఎస్ పార్టీకే సాధ్యమని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ పలు వార్డులలో ప్రచారం ఊపందుకుంది. ప్రచారానికి కేవలం మూడు రోజులుఉండడంతో ఇంటింటికీ తిరుగుతూ ఓటు వేయాల్సిందిగా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 7(తెలంగాణ పత్రిక)




జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అజరుద్దీన్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి టింబ్రిస్ చైర్మన్ ఫహీన్ ఖురేషి టీజిఐసిసి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ కలిసి టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరగనున్న సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు మరియు వ్యాపార సంస్థల (ఫర్మ్ లు)లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 (గురువారం) మరియు లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు మూడో వార్డ్ అభివృద్ధికి మలుపు

- మాయమాటలకు మోసపోకుండా అభివృద్ధికి ఓటెయ్యండి. గోపి

కోదాడ: ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక)



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని 3వ వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి అన్నారు. శనివారం 3వ వార్డులో గడప గడపకు పెద్ద ఎత్తున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గోపి మాట్లాడుతూ. గడప గడపకు తిరుగుతూ ఓటర్లను కలిసి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని వంగూరి గోపి ఓటర్లను కోరారు .కౌన్సిలర్ గా గెలిపిస్తే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి, రెడ్డి పూర్తి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకోవచ్చు వార్డుని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. 3 వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో సామినేని నరేష్, యాతకుల జ్యోతి మధుబాబు ,బుర్ర పుల్లారెడ్డి, కమతం వెంకటయ్య,వంగూరి యేసు పాదం ,కమతం కోటేశ్వరరావు, బొల్లు కృష్ణయ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో పాల్గొన్న బానోత్ భీముడు

- 6వ వార్డులో కాంగ్రెస్ విస్తృత ఇంటింటి ప్రచారం
- జూపల్లి శశికళకు ప్రజల నుంచి అనుకూల స్పందన

అశ్వరావుపేట (ఆర్సి): ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక



అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించింది. ఈ ప్రచార కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ భీముడు పాల్గొని, 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి శశికళకు మద్దతుగా ప్రజలను కలిశారు. శనివారం నిర్వహించిన ఈ ప్రచారంలో వార్డు పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 6వ వార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా వార్డులో రోడ్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధిదీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలపై జరగాల్సిన పనులను ప్రస్తావించారు. అదేవిధంగా ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుంటూ ఒక్కొక్క సమస్యను గమనికలోకి తీసుకున్నారు. ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే మిగిలిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అభ్యర్థి జూపల్లి శశికళ మాట్లాడుతూ, "మీరు అండగా ఉండి ఆదరిస్తే 6వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తాను. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలిగా పనిచేస్తాను" అని తెలిపారు. ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే 6వ వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే పూర్తి బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే తన ప్రధాన అజెండాగా ప్రజలతో మమేకమవుతూ సాగిన ఈ ప్రచారానికి వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. స్థానిక సమస్యలపై అవగాహనతో పాటు ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా సాగిన ఈ ఇంటింటి ప్రచారం ఎన్నికల వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చినట్లు వారు పేర్కొన్నారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలు

- 16వ వార్డులో కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- ఆదిలక్ష్మికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు

అశ్వారావుపేట (ఆర్సి): ఫిబ్రవరి 7 । తెలంగాణ పత్రిక.



అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది. ఈ ప్రచారంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని, 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దండా బత్తుల ఆదిలక్ష్మితో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజలను కలిసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత 16వ వార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చిస్తూ, రోడ్లు, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధిదీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, "ప్రజల మధ్య నిరంతరం ఉండే వ్యక్తికే ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుంది. ఆదిలక్ష్మి ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకురాలు" అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి శాశ్వత పరిష్కారాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అభ్యర్థి దండా బత్తుల ఆదిలక్ష్మి మాట్లాడుతూ, ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే 16వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డు సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ సాగిన ఈ ప్రచారానికి 16వ వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేస్తూ ప్రజల మద్దతు కోరారు.

# ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం, ఫిబ్రవరి 07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

2వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు-2026 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు మున్సిపాలిటీకి 1వ సాధారణ ఎన్నికల లో మొత్తం 20 కౌన్సిల్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నేపథ్యం లో ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్



నం.18004257109 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేరాల నిజ నిర్ధారణలో సీసీ కెమెరాలు సజీవ సాక్ష్యాలు..

**- హుజురాబాద్ ఏసిపి మాధవి..**

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 7 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో శనివారం సి సి కెమెరా లను హుజురాబాద్ ఏసిపి మాధవి,సీఐ లక్ష్మి నారాయణ లు ప్రారంభించారు . బొంతుపల్లి గ్రామస్తులు హుజురాబాద్ ఏసిపిని డప్పు చప్పులతో, టపాసులు పేలుస్తూ, పూల గుచ్ఛం అందజేస్తూ, ఘన స్వాగతం పలికారు. బొంతుపల్లి గ్రామానికి చెందిన నరహరి వీరారెడ్డి జ్ఞాపకార్థం కుమారులైన నరహరి కోమల్ రెడ్డి నరహరి రాజి రెడ్డి, నరహరి కొండల్ రెడ్డి లు ముగ్గురు సంయుక్తంగా లక్ష రూపాయల వ్యయంతో గ్రామంలో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.సి సి కెమెరా ల ప్రారంభోత్సవనికి ఏసీపీ మాధవి ముఖ్య అతిధి గా విచ్చేశారు.సీసీ కెమెరాల దాతలను, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ల ను ఏసీపీ మాధవి అభినందిస్తూ, శాలువా కప్పి, పోలీస్ డిపార్ట్మెంట్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ సమావేశంలో హుజురాబాద్ ఏసిపి మాధవి మాట్లాడుతూ నేరాల నిజనిర్ధారణలో సీసీ కెమెరాలు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయని, గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, గ్రామంలోని గొడవలు, అల్లర్లు, దోపిడీలు, దొంగతనాలు,యాక్సిడెంట్ వంటి ప్రమాదాలలో దోషులను వెంటనే గుర్తించవచ్చని,ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకుంటే గ్రామం సుభిక్షంగా ఉంటుందని, నిఘా నేత్రాలు గ్రామ సంరక్షణలో ఎల్లప్పుడు తోడ్పడుతాయని,



నేరాల నిజనిర్ధారణ లో సాక్ష్యాలుగా నిలుస్తాయని,గ్రామంలో లక్ష రూపాయల వ్యయంతో 10 సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఐ లక్ష్మి నారాయణ,ఎసై ఆవుల తిరుపతి,సర్పంచ్ బావు సంపత్, ఉపసర్పంచ్ నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్‌లు చదువు జితేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వార్డ్ సభ్యులు తిరుపతి, కర్ర మంజుల, ఎమ్ సుగుణ, బి శంకర్, ఎల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుక నుంచి పరమపదం వరకు హామీలే

**- ఇస్నాపూర్‌లో స్వతంత్ర అభ్యర్థి వినూత్న ప్రచారం**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ఆసక్తికరంగా మారింది. సాధారణంగా ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో వినిపించే భారీ హామీలు ఈసారి మున్సిపల్ ఎన్నికల్లోనూ వెల్లువెత్తుతున్నాయి. ఇస్నాపూర్ మున్సిపాలిటీ 13వ వార్డులో కాంగ్రెస్ టికెట్ ఆశించి చివరకు స్వతంత్రంగా బరిలోకి దిగిన లక్ష్మి వినూత్న హామీలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆడపిల్ల పుడితే రూ.16 వేల నగదు, పెళ్లికి రూ.25 వేలు, మరణిస్తే రూ.10 వేలు అందిస్తామని ప్రకటించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దీనితో పాటు రెండు పడకగదుల ఇళ్లు, ప్రతి వీధికి విద్యుత్ దీపాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రైనేజీలు, రోడ్ల అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనతో పాటు సొంత నిధులతో పెన్షన్లు అందిస్తామని హామీ ఇస్తున్నారు. ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో లక్ష్మి




హామీల వర్షం కురిపిస్తూ ప్రచారాన్ని ఉద్ధృతం చేయడంతో, ఈ హామీలు ఎంతవరకు అమలవుతాయన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

# సంగారెడ్డి జిల్లాలోని అతిపెద్ద మేనిఫెస్టో పెట్టి మున్సిపల్ అభ్యర్థిగా నిలిచిన కొత్తపల్లి శ్రీకాంత్

సంగారెడ్డి ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి పట్టణంలో 16వావార్డులో తెలంగాణ రాష్ట్ర సమితి సందర్భంగా పోటీలో నిలిచిన కొత్తపల్లి నాని. ఆయన యొక్క మేనిఫెస్టో చూస్తే ఎమ్మెల్యేలు ఎంపీలు సైతం ఆశ్చర్యపోయి విధంగా ఉంది. మున్సిపల్ కౌన్సిలర్ అంటే ఇలా ఉండాలి అని చూపించే సత్తా ఇదివరకు చూపించిన సత్తా కూడా ఆయనకు ఉన్నదని సంగారెడ్డి ప్రజలు తెలుసు కుంటున్నారు ఆయనే కొత్తపల్లి శ్రీకాంత్. ఇట్లాంట ప్పుడు సంత నిధులతో పదో వార్డులో అభివృద్ధి కొరకు మేనిఫెస్టోను 2026 ను ఆయన విడుదల చేశారు. 1. 16వ వార్డులో ఆడబిడ్డ పెళ్లికి 25000 కానుక, 2. 16వ వార్డులో ఆడబిడ్డ పుడితే 16, వేలకానుక, 3. 16వ వార్డులో అంత్యక్రియల ఖర్చులకు 10,000 4. 16వ వార్డులో ప్రతి గల్లీకి సీసీ కెమెరాలు మరియు వీధిలైట్లు ఏర్పాటు, 5 16వ వార్డులో ప్రతి గల్లీకి డ్రైనేజీ మరియు రోడ్లు ఏర్పాటు., 6 16వ వార్డులో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడం, 7. 16వ వార్డులో పెన్షన్ అప్లై చేసి (అరువులు) రానివారికి నా సొంత నిధులతో పెన్షన్ నెలకు వెయ్యి రూపాయలు కల్పిస్తాను. 8. దేవుని చెరువు కట్టపై సెంట్రల్ లైటింగ్ వాకింగ్ ట్రాక్ మరియు ఏర్పాట్లు చేస్తాను. 9. ప్రతి ఆరు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంప్ గల్లీలో పెట్టిస్తాను. 10. మీయొక్క ఇల్లు కట్టుటకు పర్మిషన్ కానీ, మరియు ఏదైనా సమస్యలు ఉంటే మున్సిపాలిటీలో తక్షణమే పరిష్కరిస్తా. 11. వార్డులో హై టెన్షన్ వైర్లు ఏ ఇంటికి ఇబ్బంది లేకుండా తొలగించి రోడ్డు మార్గం ద్వారా వేపిస్తాను. 12. వార్డులో ప్రతి ఇంటికి చెత్త బుట్టలు పంపిణీ చేస్తాను చెత్తను ఎక్కడ బయట వేయరాదు. ఇలాంటి మేనిఫెస్టోలు సంగారెడ్డి జిల్లాలో గాని మరి ఎక్కడైనా ఉంటే నాకు పెట్టగలరని ఆయన తెలియజేశారు సొంత ఖర్చులతో ఇలాంటి మేనిఫెస్టో పెట్టడం మొదటి సారి కావడం అలాగే పోయినసారి కూడా సొంత నిధులతో పనులు చేపించి ఆదర్శ




మున్సిపల్ కౌన్సిలర్‌గా నిలిచారు. ఆ యొక్క వార్డులో అభివృద్ధి అంటేనే కొత్తపల్లి శ్రీకాంత్ నాని.

# పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభం

ఏటూరునాగారం, ఫిబ్రవరి 07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అనుసరిస్తూ ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టగా, అదనపు కలెక్టర్, జనరల్ అబ్జర్వర్‌లు దానిని నిశితంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేస్తూ టిపోల్ పోర్టల్ ద్వారా ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు 24 మంది, ఏపిఓలు 24, ఓపిఓలు 72 మందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు సంబంధించి 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఈడీఎం దేవేందర్ తదితరులు



పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి కృషి చేస్తా ఆశీర్వదించండి.

**- 12వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి వార్డు కౌన్సిలర్ జూకూరి విజయ అంజయ్య**



కోదాడ : ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక)

కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 12వ వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆశీర్వదించి గెలిపించాలని స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి జూకూరి విజయ అంజయ్య అన్నారు శనివారం గడపగడపకు విస్తృతస్థాయి ప్రచారాన్ని నిర్వహిదారు. ఓట్లను అభ్యర్థించారు ఉంగరంగుర్తుపై ఓటు వేసి.గెలిపించండి. అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తున్నాని అన్నారు. మున్సిపల్ అధికారుల సహకారంతో వార్డు అభివృద్ధి పథంలో నడిపిస్తా అన్నారు నిరుపేదలకి కార్పొరేట్ వైద్యాన్ని అతి తక్కువ ఫీజుతో అందిస్తానని హామీ ఇచ్చారు తన పిల్లలు స్వతాగా డాక్టర్లు కావడం వలన హాస్పటల్లో ఫీజు లేకుండా ఉచిత ఓపితో వైద్యం అందిస్తానని వార్డులోని ప్రధాన సమస్యలు తాగునీరు విద్యుత్ వార్డు పరిశుభ్రత డ్రైనేజ్ సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి పట్టణంలోని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు .స్థానిక నాయకులు కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపు కు సైనికుల పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు శ్రీను వంశీ మణికంఠ బాజీ అనిలా పెద్ద ఎత్తున మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి**



జహీరాబాద్ తినిధి ఫిబ్రవరి7 (తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ 14వ వార్డు హరిజన వార్డు అభ్యర్థి గౌని రాజ్ కుమార్ మద్దతుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి ప్రచారంలో పాల్గొని హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు ఈప్రచార కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కాశీనాథ్ రవి పవన్ ముజాఫర్ మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి..

**- 19వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ షాహేద్..**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి )ఫిబ్రవరి 07

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ షాహేద్ ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కల్వకుర్తి మున్సిపాలిటీ కి వైస్ చైర్మన్ గా పనిచేసిన మహమ్మద్ షాహేద్ మరోసారి 19వ వార్డులో బరిలో దిగారు. గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓటు వేయాల్సిందిగా ఓటర్లను విజ్ఞప్తి చేశారు. 19వ వార్డులో గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు, గతంలో 19వ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ షాహేద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం...

**- కల్వకుర్తి సోషల్ మీడియా ఇన్చార్జి మేకల స్వామి**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 7



కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మున్సిపాలిటీలోని 22 వార్డులలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నిలబడిన అభ్యర్థులు గెలవబోతున్నారని కల్వకుర్తి సోషల్ మీడియా ఇన్చార్జి మేకల స్వామి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రైతు భరోసా, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్ ,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడంతో కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తారని కావున కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవబోతున్నారని మేకల స్వామి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.

# “బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకోవస్తాం:కేటీఆర్

**–బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు పద్మాజీవాడి ఎక్స్ రోడ్ వద్ద స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు**



**సదాశివనగర్, ఫిబ్రవరి7(తెలంగాణ పత్రిక):**

బాన్సువాడ పట్టణంలో మున్సిపాలిటి ఎన్నికలకు బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకు సదాశివ నగర్ మండలం పద్మజీవాడి ఎక్స్ రోడ్ వద్ద ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది.కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికేందుకు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ ఎమ్మెల్యేతో ముచ్చటించారు. పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కార్యకర్తలు, నాయకుల్లో నూతనోత్తేజం నింపాలని.. ఏ ఎన్నిక అయిన సరే నియోజక వర్గాల్లో గులాబీ జెండాను ఎగురవేయాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతామన్నారు.

# ఏసీబీ కి చిక్కిన కొత్తగూడెం ఎఫ్ డి సి డివిజనల్ మేనేజర్

**– పరారిలో ఉన్న నిందితురాలు అరెస్ట్**

**అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 7, తెలంగాణ పత్రిక.**



కొత్తగూడెం ఫారెస్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మానేజేర్ తాటి శ్రావణి ణి ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ టీమ్ విశాఖపట్నం లో అదుపులోకి తీసుకున్నారు. రూ 28 లక్షలు డిమాండ్ చేసి, రెంజర్ రాజేందర్, మధ్యవర్తి గోపాలకృష్ణ ద్వారా 3.50లక్షలు తీసుకుంటున్న సందర్బంగా అన్నపురెడ్డిపల్లి మండలం సీతాయిగూడెంలో ఏసీబీ జనవరి 3 న పట్టుకున్నారు. టన్నుకు రూ 90 చొప్పున మొత్తం రూ 28 లక్షలు డిమాండ్ చేశారు. . రెంజర్ ను ఏసీబీ హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు. అప్పటినుండి డివిజనల్ అధికారిణి శ్రావణి పరారిలో ఉన్నారు. ఏసీబీ ఆమే పై నిఘా పెట్టి విశాఖపట్నం లో ఉన్నట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆమే ముందస్తు బెయిల్ కు కూడా పెద్ద ఎత్తున ప్రయత్నించారు. శ్రావణి ణి శనివారం ఏసీబీ కోర్ట్ ముందు ప్రవేశపెట్టనున్నారు. ఈ కేసు రాష్ట్ర స్థాయిలో అటవీ అభివృద్ధి సంస్థ లో సంచలనం సృష్టించింది. రాష్ట్ర బాస్ కార్యాలయం సమావేశం లో ఉండగా రెంజర్ రాజేందర్ ను ఏసీబీ అదుపులో తీసుకోవడం సంస్థ ను కుదిపేసింది.

# వీణవంక మినీ మేడారం హుండీ ఆదాయం రూ 7,65,470..

**– 150 మిల్లీ గ్రాముల బంగారం,546 గ్రాముల వెండి..**



**వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 7 ( తెలంగాణ పత్రిక)**

వీణవంక మండల కేంద్రంలోని మినీ మేడారంగా పిలవబడే సమ్మక్క-సారలమ్మ ల హుండీ లెక్కింపు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగింది. దేవాదాయ అధికారుల సమక్షంలో లెక్కింపు జరిగింది. హుండీ లెక్కింపు కరీంనగర్ అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో జరిగింది. ఈవో రాజన్న హుండీ ఆదాయాన్ని తెలుపుతూ ఈ సంవత్సరం హుండీ ఆదాయం రూ 7,65,470లు వచ్చిందని, 150 మిల్లి గ్రాముల బంగారం, 546 గ్రాముల వెండి రావడం జరిగిందన్నారు. ఈ హుండీ లెక్కింపు సహకరించిన ప్రతి ఒక్కరికి మినీ మేడారం ధర్మకర్తలు పాడి రామకృష్ణారెడ్డి, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

**– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ మండల్ తెలంగాణ పత్రిక జనవరి 7**



ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని మాతా, శిశు ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, రక్తపరీక్షల గది, స్కానింగ్ కేంద్రం, టీకాల గది, చిన్నారులకు పాలిచ్చే గది, మందుల గది, మరుగుదొడ్లు తదితర విభాగాలను పరిశీలించారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేసి, అన్ని విభాగాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అవసరమైన టీకాలు, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించి, నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. చికిత్సల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడిన కలెక్టర్, ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందుతుందని భరోసా కల్పించారు. పార్కింగ్ సమస్యలు లేకుండా చూడాలని, భద్రతా బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్ఎంవో రమేష్, విభాగాధిపతి సరోజ, ప్రోగ్రాం ఆఫీసర్ సౌమ్య, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, తహసిల్దార్ రాజు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేస్తాం ప్రచారంలో అభ్యర్థులు దూసుకుపోతున్నారు.

## ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**ఏటూరునాగారం, ఫిబ్రవరి 07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**



ములుగు జిల్లా ఇచ్చింది కేసీఆర్ అభివృద్ధి చేసింది కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీకి మున్సిపాలిటీ పట్టం కట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ మరియు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ములుగు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ జెండాయి ఎగరవేయటం ఖాయమని ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు అన్నారు. ములుగు జిల్లా ఇచ్చింది కేసీఆర్ ములుగు జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచింది బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా ఇచ్చిన తర్వాత జిల్లా కలెక్టరేట్ ములుగు పోలీస్ సూపర్డెంట్ కార్యాలయాన్ని ప్రభుత్వ ఆస్పటల్ ను మెరుగైన వైద్యం అందించడంలో కెసిఆర్ ప్రభుత్వం ఎంతో చేసిందని ములుగు అభివృద్ధి చెందడం కోసం గిరిజనుల కోసం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసింది కూడా కేసీఆర్ ప్రభుత్వమే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ ములుగు జిల్లాకు కేసిఆర్ అందించారు ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందించింది ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమేనని రాబోయే రెండున్నర సంవత్సరంలో మళ్లీ కేసిఆర్ ముఖ్యమంత్రి అవ్వటం ఖాయం ములుగు జిల్లాను మరింత అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత ఇక్కడ బిఆర్ఎస్ నాయకులు తీసుకుంటామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఇంటింటి ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారని తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ నాయకత్వాన ములుగు మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేస్తామని కాకులమర్రి లక్ష్మణ్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ఇన్చార్జి మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ములుగు మేధావులు ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి ఈ ములుగు జిల్లా ఇచ్చింది కేసీఆర్ ములుగు జిల్లాను ఏం చేసినా పొద్దు అనుకుంటే బిజెపి కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేసింది కేసీఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది అందుకే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి రాబోయే రెండు నెలలు మరింత అభివృద్ధి చేసుకుందాం అని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ మల్కా రమేష్ తాటి కృష్ణ ములుగు మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము రమేష్ రెడ్డి టౌన్ అధ్యక్షులు చేన్న విజయ్ కుమార్, కోగిల మహేష్, వేములపల్లి బిక్షపతి కౌన్సిలర్ అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తాటి

**– బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గడప గడపకు ప్రచారం చేసిన తాటి వెంకటేశ్వర్లులి**

**అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 7, తెలంగాణ పత్రిక.**



అశ్వారావుపేట మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన బి.ఆర్.ఎస్ పార్టీ 15వ వార్డు అభ్యర్థి విజయార్థం అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ,ముమ్మరంగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ 15వ వార్డు అభ్యర్థి ఆరేపల్లి వెంకట నాగ సౌజన్యని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారం లో భాగంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని. అభివృద్ధి కేవలం బి ఆర్ ఎస్‌తో సాధ్యమని, మున్సిపాలిటీ పురోభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

# తపాల శాఖ ద్వారా సరికొత్త బీమా పథకం






**– కేవలం రోజుకు 2 రూ,చెల్లించడం ద్వారా 15 లక్షల ఆక్సిడెంటల్ పాలసీ పొందవచ్చు**

**– వెల్దుర్తి బాధిత కుటుంబ సభ్యులకు 15 లక్షల ప్రమాద బీమా చెక్కును అందుచేత**

**– మెదక్ డివిజన్ తపాలా శాఖ ఇన్స్పెక్టర్ కులకర్ణి సందీప్**

**మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక):**

తపాలా శాఖ ద్వారా సరికొత్త భీమా పథకాలు ప్రవేశపెట్టినట్లు వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ మెదక్ నార్త్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ కులకర్ణి సందీప్ పేర్కొన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం మెదక్ నార్త్ సబ్ డివిజన్ తపాలా శాఖ ఇన్స్పెక్టర్ కులకర్ణి సందీప్ ఆధ్వర్యంలో భీమా పాలసీలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా శాఖలో ప్రమాద భీమా పాలసీ తీసుకుని గత ఏడాది ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన గ్రామ వాస్తవ్యుడు పంపరి సత్యనారాయణ భార్య పంపరి కళావతి కు గ్రామ సర్పంచ్ ఆదర్ష్ , ఉప సర్పంచ్ శ్రావణ్ మరియు గ్రామ పెద్దల సమక్షంలో రూపాయలు పదిహేను లక్షల ప్రమాద భీమా పాలసీ చెక్కును అందించారు. ఆనంతరం సందీప్ మాట్లాడుతూ, తపాలా శాఖ ద్వారా సేవలందిస్తున్న అనేక భీమా పథకాలపై ప్రజలకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం రోజుకి రూ. 2 చెల్లించడం ద్వారా 15 లక్షల ఆక్సిడెంటల్ పాలసీ పొందవచ్చని, ఇన్సూరెన్స్ చేసుకోవడం ద్వారా ధీమాగా, ప్రశాంతంగా ఉండవచ్చని, గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ ద్వారా అందిస్తున్న భీమా పాలసీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత పోస్ట్ మాస్టర్లకు సూచించారు. తపాల శాఖ ద్వారా అందిస్తున్న భీమా పాలసీ పథకాలపై ఒక్కొక్కటిగా సమావే శంలో వివరించారు. ఈ కార్యక్రమంలో, IPPB మెదక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ హర్షవర్ధన్, మెయిల్ ఓవర్సీర్ వినయ్ ఎల్దుర్తి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మజర్, మండలంలోని వివిధ గ్రామాల పోస్ట్ మాస్టర్ లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# ఎస్ జి టి ఉపాధ్యాయ పోస్టుల రద్దును విరమించాలి, జీవో నెంబర్ 25 ను సవరించాలి

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నీ కలిసిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు**

**మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక):**

జీవో నెంబర్ 25 ద్వారా రేషనలైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టుటకు ముందు జీవో 25 ను సవరించి విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తిని తగ్గించిన తరువాతనే రేషనలైజేషన్ ప్రక్రియను చేపట్టాలి. ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులన్నీ ని క్లియర్ చేయాలి.Cps ఉద్యోగుల విషయంలో డిఏ ఎరియర్స్ ఇన్స్టాల్మెంట్స్ ని విడుదల చేయాలి.రిటైర్డ్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్‌ని ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలి. పండితే వ్యాయామం ఉపాధ్యాయ పోస్టుల ఉన్నతీకరణలో జీవోలను సవరిస్తూ మళ్ళీ ఎస్జీటీలకు అవకాశం కల్పించాలి. ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను బంజూరి చేయాలి ఈ



కార్యక్రమంలో SGTU రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మహిపాల్ రెడ్డి, వెంకటేశం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేయండి

**- ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి.**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 ఫిబ్రవరి**

సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 202628 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తోముగియ నున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఓరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారినకు సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9



నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 ఫిబ్రవరి**

మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, కౌంటింగ్ సూపర్వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్‌కు శిక్షణ కార్యక్రమం పూర్తయిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి శనివారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ కు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ ప్రతి అంశంపైన సంపూర్ణంగా అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుసరించాల్సిన విధానం, లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలైన ఓట్ల లెక్కింపు ఏవిధంగా చేపట్టాలి, కౌంటింగ్ టేబుల్స్, రౌండ్లు వారిగా ఫలితాలు వెల్లడిలో కౌంటింగ్ సూపర్వైజర్స్ తిసుకోవాల్సిన జాగ్రత్తలు,ఏజేంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. నాలుగు మున్సిపాలిటీలకు కలిపి 31 కౌంటింగ్ సూపర్వైజర్స్ ,62 కౌంటింగ్ అసిస్టెంట్స్ ను నియమించుకోవడం జరిగిందని ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఒక రిటర్నింగ్ అధికారికి ఒక టేబుల్ చొప్పున నాలుగు మున్సిపాలిటీలకు 26 టేబుల్స్ ఏర్పాటు



చేసి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు సూచించారు. ఫిబ్రవరి-13 న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించి ఫిబ్రవరి 13వ తారీకు ఉదయం 6 గంటల వరకు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవాలని అన్నారు. ఉదయం 8 గంటలకల్లా మున్సిపల్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు దశలలో బ్యాలెట్ బాక్స్ ల ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని, మొదటి దశలో ప్రాథమిక కౌంటింగ్ , రెండవ దశలో వివరణాత్మక కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ఏజేంట్ల వివరాలు అందిన వారికే ఆర్వోలు ఏజేంట్లగా గుర్తింపు కార్డులు జారిచేయాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తరచుగా ఎదురయ్యే వివిధ సంఘటనలను ఏ విధంగా పరిష్కరించాలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కౌంటింగ్ సూపర్వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్‌కు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడులు కార్మికుల మెడకు ఉరి తాళ్ళు

**- కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోర్టుల రద్దుకై పోరాడుదాం.**

**- పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం.**

**- ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం**

**పెబ్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్.**

**సదాశివపేట, ఫిబ్రవరి 7, (తెలంగాణ పత్రిక)**



దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులు అమలు అయితే కార్మికుల మెడకు ఉరితాడులా మారుతాయని peb పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు చందాపూర్ గ్రామంలో ఉన్న Peb పెన్నార్ పరిశ్రమలో కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వి ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడం ద్వారా కార్మికులకు పూర్తిస్థాయి బానిసలుగా మార్చేందుకు పెట్టుబడు దాలకు ఊడిగం చేసేందుకు లేబర్ కోర్టులు తెచ్చిందని అన్నారు. కార్మికులకు నష్టం తెచ్చే ఈ లేబర్ కోర్టును తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు దేశంలో ఉన్న గుప్పెడు మంది పెట్టుబడుదాల కోసం కొట్లాను కోట్ల మంది కార్మిక వర్గాన్ని బలి చేయడం సరైనది కాదన్నారు . కార్మిక చట్టాలను నియంతృత్వంగా దౌర్జన్య పూర్తంగా కేంద్ర ప్రభుత్వం తమ తన చేతుల్లోకి తీసుకొని మార్చివేసింది ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అని అన్నారు. బ్రిటిష్ కాలంలో బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం యూనియన్ల ఏర్పాటు కార్మిక హక్కుగా పొందారు. కానీ లేబర్ కోడితో కార్మికుల సంఘం పెట్టుకుని హక్కు సంఘటితమైన హక్కు నిరసనలు సమ్మె చేసే హక్కులపై ఉక్కు పాదం మోపారు ఉద్యోగ భద్రత పట్ల యజమానులకు అన్ని బాధ్యతలను తొలగించారు. కార్మిక వర్గం ఫిబ్రవరి 12వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సమర శంఖం పూరించాలని సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెబ్బు పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నీలం మల్లేశం శ్రీనివాస్ రవికుమార్ మోహన్ చారి నాగరాజు శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై కళాజాత ప్రదర్శన



**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 7 ఫిబ్రవరి 2026**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శనివారం రోజు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత, బాల కార్మికుల నిర్మూలన వ్యవస్థపై, మహిళల్లో రక్తహీనత, నర్సాముక్త, భారత్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్,గంజాయి, కొకైన్ లాంటి మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే రోగాల గురించి తదితర అంశాల పట్ల కళాకారులు పాటలు పాడి ప్రజలను చైతన్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కళాజాత బృందం టీం లీడర్ ఎం సువర్ణ, ఎస్ శ్రీనివాసులు, డప్పు నరసింహా, జి.శివలింగం డి కృష్ణయ్య, ఎం రాధా, ఎస్ శ్రీదేవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక బ్రిడ్జ్ సమీపాన ట్రాక్టర్, బైక్ ఢీకొని యువకుడి తలకు గాయాలు..

**- 108 లో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు...**

**వీణవంక ప్రతినిధి,ఫిబ్రవరి 7( తెలంగాణ పత్రిక).**



వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన ఏరుకొండ భాస్కర్ (35) శనివారం వీణవంక బ్రిడ్జి సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ని ఢీ కొనడం వల్ల తలకి తీవ్ర గాయాలు అయ్యాయి.సమాచారం అందుకున్న వీణవంక 108 సిబ్బంది ఈఎంటి ఐలవేణి కుమార స్వామి పైలెట్ సులుగూరి శ్రీధర్ అత్యవసర ప్రథమ చికిత్స అందించి, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

# రైతు సోదరులకు యూరియా బుకింగ్ పై ముఖ్య ప్రకటన

**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 7 ఫిబ్రవరి 2026**

మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన యూరియా బుకింగ్ యాప్ అనగా ఫర్టిలైజర్ యాప్ 1.0.6 వర్షన్ అని అప్డేట్ చేయడం జరిగినది. గతంలో జిల్లా కేంద్రంగా పెట్టడం వలన జిల్లా లో ఉన్న రైతు ఏ మండలం నుంచి ఏ మండలం కైనా యూరియా బుక్ చేసుకునే అవకాశం ఉన్నది. ఇప్పుడు ప్రస్తుతానికి కేవలం మండలానికి ఒక కేంద్రంగా పెట్టడం జరిగినది. దీనివలన ఏ మండలంలో పట్టాదారు పాస్ పుస్తకం, పొలం ఉన్న రైతు కేవలం ఆ మండలంలోనే యూరియా బుకింగ్ చేసు కోవడానికి అవకాశం ఉన్నది. కాబట్టి రైతులందరూ మీ ఫోన్లో ప్రస్తుతానికి ఉన్న ఫర్టిలైజర్ యాప్‌ని 1.0.6 వర్షన్ కి అప్డేట్ చేసుకోవాల్సిందిగా ముఖ్య సూచన చేస్తున్నాము.అలా చేసుకున్న తర్వాత మాత్రమే యూరియా బుకింగ్ అయ్యే అవకాశం ఉన్నది. రైతులందరూ అర్థం చేసుకోవాలని పిఎసిఎస్ సీఈవో శివ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.


# గంభీరావుపేటలో “తెలంగాణ పత్రిక“ క్యాలండర్ ఆవిష్కరణ



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను ఎంపీడీవో రాజేందర్ తహసిల్దార్ మారుతి రెడ్డి ఎస్సై అనిల్ కుమార్ సఫాయి కార్మికుల సిబ్బందితో కలసి విడుదల చేశారు ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ,అతి తక్కువ కాలంలోనే తెలంగాణ పత్రిక విశేష ప్రజాదరణ పొందడం అభినందనీయమని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో ఈ పత్రిక తనదైన ముద్ర వేసుకుందని వారు ప్రశంసించారు ఎల్లప్పుడూ నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ, ప్రజల నమ్మకాన్ని కాపాడుకోవాలని కోరారు సామాన్యుల సమస్యలను వెలుగులోకి తెస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజా పక్షాన పోరాడుతూ,వాస్తవాలను ప్రజలకు అందించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మన వార్త రిపోర్టర్ మిట్టపల్లి ఆంజనేయులు మన ప్రగతి రిపోర్టర్ పరుచూరి మహేష్ మండల సిబ్బంది స్థానిక సఫాయి కార్మికులు పాల్గొన్నారు తమ పత్రికపై నమ్మకం ఉంచిన అధికారులకు పాఠకులకు తెలంగాణ పత్రిక యాజమాన్యం తోపాటు మండల రిపోర్టర్ సిరిపురం అంజయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెబ్బేరు మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని శ్రీరంగాపూర్ కాంగ్రెస్ నాయకుల ప్రచారం



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 7 ఫిబ్రవరి 2026

శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పెబ్బేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో విస్తృత ప్రచారం. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీలో తొమ్మిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అక్కి శ్రీనివాస్ గౌడ్ గారికి మద్దతుగా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించిన శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేటి మరియు శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం గంగాధర్ యాదవ్. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దీ=ూ,దీజ్రూ మోసాపూరిత మాటలు నమ్మి మోస పోవద్దు అని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు.

## కలెక్టరేట్ కాంప్లెక్సుసిబ్బంది పనితీరు పై అధికారులతో ఆరా

– విధులు, బాధ్యతలను గుర్తు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 ఫిబ్రవరి

కలెక్టరేట్ కార్యాలయంలోని పలు వివిధ శాఖల కార్యాలయాలను కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం లో ఎన్ఐసీ కార్యాలయం తో పాటు డిఆర్డిఓ, సివిల్ సప్లై, సంక్షేమ శాఖ , కార్యాలయాలను పరిశీలిస్తూ. అధికారులు సిబ్బంది పనితీరును ఆరా తీశారు. కార్యాలయాల్లో సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతూ ఆ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యాల యాలు పరిశీలనలో కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్, సూపరింటెండెంట్ రవీందర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

– 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొహమ్మద్ సోఫీ




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఫిబ్రవరి 07

కల్వకుర్తి మున్సిపాలిటీ 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మొహమ్మద్ సోఫీ బరిలో ఉన్నారు. శనివారం వార్డులో తన అనుచరులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో చెయ్యి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. వార్డులో తాగు నీరు సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్డులు మెరుగు పరుస్తానన్నారు. యువకుడిగా మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించాలని ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని మొహమ్మద్ సోఫీ అన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మవెంకటయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ గోపిరెడ్డి లక్ష్మీ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆది బసవేశ్వర స్వామి ఆలయానికి రూ 6000 గ్రామ సర్పంచ్ విరాళం

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 7 ఫిబ్రవరి 2026



శ్రీరంగాపూర్ మండల్ శ్రీ ఆది బసవేశ్వర స్వామి ఆలయా కమిటీకి 6000/–రూపాయలు విరాళాలు ఇచ్చిన శ్రీరంగాపూర్ మండల్ సర్పంచ్ వీ మద్దిలేటి. శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ ఆ దేవుడిని మనస్పూర్తిగా కోరుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ

– 48వార్డులలో చేతి గుర్తుపై ఓటు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించలి.. ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

– మిర్యాలగూడ పట్టణ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 7:(తెలంగాణ పత్రిక):–



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 4, 7, 8, 9, 15, 16, 21, 34, 35, 45 వార్డులలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు చేతి గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేయమని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి మనకి అప్పగించారు ఐనా కూడా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు నుంచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూ, నిరుపేదలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగిస్తుంది అని అన్నారు. కావున మనం అంతా ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన అవసరం ఉంది.. రానున్న మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమా పథకాలు పేదలకు అందిస్తామని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మిర్యాలగూడ మున్సిపాలిటీ లోని 48వార్డులకు గాను 48వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా తమ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యులు అవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలి

– కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 ఫిబ్రవరి



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. తూప్రాన్ మున్సిపాలిటీకి సంబంధించి తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ను మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు. తూప్రాన్ మున్సిపాలిటీకి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం పరిశీలించారు. ఓటర్ జాబితా నెంబర్,, ఓటర్ జాబితాలో సీరియల్ నెంబర్ను పరిశీలించారు, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు డ్యూటీ ఆర్డర్ తో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు కార్డు తీసుకుని రావాలని సూచించారు..ఓటింగ్ సరళి వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతగా జరిగేలా చూడాలని, ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మూడో వార్డు అభ్యర్థి దేయంగా ప్రజాసేవయే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ కొండాపురం జగదీశ్వర్ (జగన్)

సంగారెడ్డి ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి పట్టణంలోని మూడో వార్డు అభ్యర్థిగా కొండాపురం జగదీశ్వర్ గారికి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మూడో వార్డు కౌన్సిలర్ గా నిర్ధారించడం జరిగినది. ఇలాంటి అప్పుడు మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకే వేసి గెలిపించగలరని నా యొక్క ప్రార్థన. దేశం కోసం ధర్మం కోసం ప్రగతి కోసం మన నరేంద్ర మోడీ కమలం పువ్వు గుర్తుకే మన ఓటు అనే నినాదంతో ముందుకు వస్తున్నటువంటి కొండాపురం జగదీశ్వర్ (జగన్) ప్రభుత్వాలు అన్ని ఉంటాయి కానీ బలపడే ప్రభుత్వము ఉండాలి బలం వల్ల నాయకుడు ఉండాలి అప్పుడే వాడు గాని ఒక పట్టణం గానీ ఒక మండలం గానీ ఒక ఊరు గాని అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. భారతీయ జనతా పార్టీ అంటే బలగం, బలం పనిలో ముందుకు నడవడం వంటి లక్షణాలు ఉన్నటువంటి పార్టీ మన భారతీయ జనతా పార్టీ. కమలం పువ్వు గుర్తుకే మన ఓటు అంటూ ప్రతి వాడు లోను మా యొక్క మూడో వార్డులోనూ అభివృద్ధి సంకల్పం పత్రం మనవాడు అభివృద్ధి మన లక్ష్యం ముందుకు వెళ్దామని ఆయన తెలపడం జరిగినది. 1. అభ్యర్థులైన వారందరికీ పెన్షన్లు మరియు రేషన్ కార్డులు ఇప్పించబడును. 2. అర్హులైన ఇల్లు లేని వారికి ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేయించడం జరుగుతుంది. 3. నీటి సరఫరా కోసం అవసరమైన చోట కొత్త పైపులైన్లు వేయించడం. 4. వడ్డెర కాలనీ వద్ద గల మురికి కాలువపై కప్పు నిర్మాణం వేయిస్తాం. 5. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ద్వారా మురికి కాలువల నిర్వాహనకు శాశ్వత పరిష్కారం. 6. విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ ప్రతి చౌరస్తా వద్ద ఐమాక్స్ లైట్లు ఏర్పాటు మరియు మరమ్మత్తులు. 7. వార్డులోని ప్రతి కాలంలో సిసి రోడ్ల నిర్మాణం పనులు. 8. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన. 9. గర్భిణీ స్త్రీలకు పోషకాహార తిట్ల పంపిణీ. 10. ఉచిత వైద్య శిబిరాల ఏర్పాట్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి. 11. ఆడబిడ్డ పుడితే రూ. 5000 చిలుకానుకగా మా వ్యక్తిగత నిధులనుండి ఇస్తాను. 12. వార్డు ప్రజలకు వారి ఫంక్షన్లు నిర్వహించు కొనుటకు ప్రభు మందిర్లో గల ఫంక్షన్ హాల్ ఉచితంగా ఇవ్వబడును. 13. చెరువు కట్ట సమీపంలో జంతు వ్యర్థాలు మరియు మాంసాహార వేస్తారు వేయకుండా తగిన పరిష్కారం తీసుకుంటాం. 14. చిన్న పిల్లల దినోత్సవం శారీరక వికాసానికి అనువైన మార్కులు మరియు ఓపెన్ జిమ్లు ఏర్పాట్లు. 15. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వాడు ప్రజలకు అందించడం మా యొక్క లక్ష్యం. ఎన్ని పథకాలను ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తానని మీ ఓటుతో మన మూడోవాడు భవిష్యత్తును మార్చడమే నా యొక్క లక్ష్యమని కొండపురం జగదీశ్వర్ తెలపడం జరిగినది. ఇలాంటప్పుడు అత్యధిక మెజార్టీతో కమలం పువ్వు గుర్తుకి మన ఓటు అని నినాదంతో ముందుకు వచ్చినటువంటి జగన్ను అందరూ గుర్తించి మూడోవాడు సభ్యులందరూ ప్రజలందరూ ఓటు వేసి గెలిపించాలని నా యొక్క ప్రార్థన. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధిని చూడండి చూసి మరి మీరే గెలిపిస్తారని నా యొక్క అభివృద్ధి లక్ష్యం. గడప గడపకు ప్రతి వ్యక్తికి కలిసి తిరిగి కమలం పువ్వు గుర్తుకు ఓటెయ్యాలని చెప్పడం నా యొక్క బాధ్యత కాబట్టి అందరికీ కలిసి కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని ప్రతి గల్లీ గల్లీ గడపగడపకు తిరిగి చెబుతున్నాను. ఇలాంటప్పుడు గమనించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని వాడు సభ్యులందరూ నా వైపు ఉన్నారని నేను అనుకుంటున్నాను కాబట్టి వారందరూ కలిసి నన్ను గెలిపించి దేశం కోసం ధర్మం కోసం మన కొండాపురం జగదీశ్వర్ ను గెలిపించాలని మనవి.

## ప్రజల పక్షాన పోరాటం చేసే వారికి ఓటువేసి గెలిపించలి

– ఐద్వా జాతీయ నాయకురాలు మల్లు లక్ష్మి

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 7:(తెలంగాణ పత్రిక):–




ఈనెల 11వ తేదీన మిర్యాలగూడ మున్సిపాలిటీకి జరగనున్న ఎన్నికల్లో ప్రజల పక్షాన పోరాటాలు చేసే మధులతను గెలిపించాలని ఐద్వా జాతీయ నాయకురాలు మల్లు లక్ష్మి కోరారు. శనివారం నాడు స్థానిక 17వ వార్డులో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మధులత గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో మహిళల నుండి మంచి స్పందన కనిపించింది. వార్డులో గతంలో కూడా సిపిఎం కౌన్సిలర్ స్వర్గీయ రామిరెడ్డి కౌన్సిలర్ గా గెలిచిన సమయంలో అభివృద్ధి జరిగిందని వారు గుర్తు చేసారు. ప్రజా సమస్యల పట్ల సిపిఎంకు అలాంటి నిబద్ధత ఉంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పట్టణంలో మహిళా సమస్యలు చాలా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో పాలకవర్గం విఫలమైందని తెలిపారు. పట్టణంలో రైల్వే సమస్య మురికి నీటి సమస్య పేదలకు ఇవ్వాల్సిన రేషన్ కార్డులు ఇవ్వడంలో పాలకవర్గం విఫలమై ందన్నారు. 17వ వార్డు నుండి పోటీ చేస్తున్న మహిళతో పోరాట కుటుంబం నుండి వచ్చిందని తమ కుటుంబాల్లో మల్లు స్వరాజ్యం వెంకట నరసింహారెడ్డి మొదటి నుండి ప్రజల కొరకే పాటు పడుతున్నారని అలాంటి కుటుంబం నుంచి వచ్చిన మధులత కూడా ఎన్నికల్లో గెలిస్తే ప్రజా సమస్యలే ఎజెండాగా పరిష్కార దిశగా పనిచేస్తుందని ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట మహిళా సంఘం నాయకురాలు ప్రభావతి వరలక్ష్మి గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మకల్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**- అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం**

మాడ్గులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 7:(తెలంగాణ పత్రిక):-

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడ్గులపల్లి మండలం బొమ్మకల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఆదేశానుసారము పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం పోషణ అభియాన్ కార్యక్రమం బొమ్మకల్ గ్రామ సర్పంచ్ కల్పన కిరణ్, ఉప సర్పంచ్ రజిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచిని ఉపసర్పంచిని అంగన్వాడి టీచర్స్ శాలువా తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాలు కథలు పాటాలు నేర్పించడం జరిగింది. ఎల్కేజీ యూకేజీ పాఠాలు చెప్తారని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది అంగన్వాడీ టీచర్ పేరమళ్ళ వెంకటమ్మ సరిత రత్నమ్మ ఆయాలు ఆశ వర్కర్లు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో కామినేని హాస్పిటల్ వారిచే గ్రామ సర్పంచ్ కల్పనా కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. అయొక్క గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి యొక్క ఆరోగ్యాన్ని చూపించుకోవడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్



మాట్లాడుతూ ఇలాంటి హెల్త్ క్యాంపుల వల్ల గ్రామంలో ఉన్న పేద ప్రజలు వారి యొక్క ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు చూపించుకుని వారి యొక్క ఆరోగ్యం పట్ల జాగ్రత్త ఉండటం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కామినేని హాస్పిటల్ డాక్టర్స్ మరియు స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ ఆయాలు మరియు హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ గురుస్వామి, ఎంఎల్ హెచ్పి భవాని అంమ్స్ ఉమారాణి, శిల్ప, ఆశ మణెమ్మ, పాల్గొనడం జరిగింది.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి**
**- కార్మిక వ్యతిరేక విధానాలు మోడీ ప్రభుత్వం విడనాడాలి**
**- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్**

కోదాడ : ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక)

కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్రంలో ని బిజెపి ప్రభుత్వం కూలీల నోటిలో మట్టి కొట్టేందుకు వి. బి.జి రాంజీ పేరుతో కొత్త బిల్లు తెచ్చిందని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ ఆరోపించారు. శనివారం లాల్ బంగ్లాలో జరిగిన విలేకర్ల సమావేశంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న జరిగి దేశ వ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో దేశంలో ఉన్న సమస్యలను పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకువస్తూ, ప్రజా వ్యతిరేక, రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో వి బి జి రామ్ జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు




చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ పై రైతులు పెద్ద ఎత్తున సంవత్సర కాలంగా పోరాటం చేసి అనేకమంది అమరులై నరేంద్ర మోడీ మెడలు వంచి రెండు చేతుల క్షమాపణ చెప్పించిన ఘనత రైతు పోరాటందని అన్నారు. వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కోసం పాలన సాగిస్తూ కార్మికుల జీవితాలపై బుల్డోజర్లు నడుపుతోందని, లేబర్ కోడ్లు కార్మిక వర్గంపై బహిరంగ యుద్ధ ప్రకటనతో సమానమని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కుల, మత, వర్గ భేదాలు లేకుండా రైతులు, కార్మికులు, ఉద్యోగులు, ప్రజలంతా ఏకమై పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పోటు లక్ష్మయ్య, ఉదయగిరి, వక్కవంతుల నరసింహ రావు, డి రవి, పారేల్లి నాగయ్య పాల్గొన్నారు.

# పాఠశాలకు కంప్యూటర్ల బహూకరణ

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7, కొడకండ్ల:

ప్రాథమికోన్నత పాఠశాల, పాఖాల, ప్రధానోపాధ్యాయులు అందె సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీలో మేనేజర్ గా పనిచేస్తున్న రాపాక స్వాతి నాగరాజు పాఖాల ప్రాథమికోన్నత పాఠశాలకు కంప్యూటర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వాతి నాగరాజు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మరింత అందుపుచ్చు కోవడానికి ఉపయోగపడే సాధనమైన కంప్యూటర్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉంటే పట్టణ ప్రాంత విద్యార్థులు తో సమానంగా అన్ని రంగాలలో రాణించగలుగుతారు, బాలికలు మరియు మహిళలు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని నేర్చుకున్నట్లయితే వారు ఆర్థికంగా మంచి ఉన్నత స్థితిలో ఉండటమే కాకుండా వారి కుటుంబాన్ని కూడా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారు అని ఆలోచన కలిగి ఉన్న ఇన్ఫోసిస్ ఫౌండర్ అయినటువంటి సుధా మూర్తి గారి ఆశయం మేరకు కంప్యూటర్లు అందజేయడం జరిగింది అని అన్నారు. విద్యార్థులు ఈ కంప్యూటర్ల



ను ఉపయోగించుకుని చక్కటి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భానుచందర్, పరుశరాములు, రవీందర్ , రిదా నౌషిన్ మరియు టీజీఆర్ఎస్ ప్రిన్సిపాల్ తమ్మీ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

# గులాబీ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న పట్టణ ప్రజలు

**- మిర్యాలగూడ పట్టణంలోని 10వ,11వ, 3వ, 8వ వార్డుల్లో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న యువనేత**
**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ**

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 7:(తెలంగాణ పత్రిక):-

మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీకి అన్ని వార్డుల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నరు అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ తెలిపారు. తెలంగాణకు మేలు జరగాలంటే మన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. కాంగ్రెస్ ఢిల్లీకి సంచులు మోసే పార్టీ అని అన్నారు. ఎట్టి పనికైనా మట్టి పనికైనా మన తెలంగాణ పార్టీ ఉండాలని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణం లోని 10వ, 11వ, 3వ, 8వ వార్డుల్లో నల్లమోతు సిద్దార్థ పర్యటించారు. ఆయా వార్డుల్లో గడపగడపకు వెళ్లి వార్డు ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. అదే విధంగా మిత్ర పక్షాలు బలపర్చిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నల్లమోతు సిద్దార్థ మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఏ వార్డుకు వెళ్ళినా వార్డు ప్రజలు గులాబీ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మిర్యాలగూడ పట్టణ ఓటర్లు వారి ఓట్లను బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు నమోదు చేసి బుద్ధి చెప్పాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత నల్లమోతు భాస్కర్ రావు కే దక్కుతుందని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మిర్యాలగూడ అభివృద్ధిలో 20ఏండ్లు వెనక్కి వెళ్ళిందన్నారు. మన ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టిన రేవంత్ సర్కారుకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేయాలని వార్డు ప్రజలను కోరారు. మిర్యాలగూడ పురపీఠంపై గులాబీ జెండా ఎగురవేయాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్దే తమ అభ్యర్థుల గెలుపునకు దోహదపడుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను, మిత్రపక్షాలు బీఆర్ఎస్ - సీపీఎం బలపర్చిన అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్దార్థ కోరారు.

# ఇబ్రహీంపూర్ గ్రామంలో 128వ రామా బాయ్ జయంతి వేడుక

మెదక్ జిల్లా చేగుంట తెలంగాణ పత్రిక 07/02/2026



చేగుంట మండల ఇబ్రహీంపూర్ గ్రామంలో. రామా బాయ్. 128వ జయంతి గ్రామ సర్పంచి కోమల జ్యోతి ఉపసర్పంచి చౌదరి శ్రీనివాస్. చిత్రపటానికి పూలమాల లు వేయడం జరిగింది భారత సామాజిక విప్లవ చరిత్రలో రమాబాయి అమ్మస్థానం భారతదేశంలో సామాజిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంత గొప్పదో ఆ మహోన్నత విప్లవ వెనుక నిలిచిన మాత యూత్ అధ్యక్షులు ఎగ్గడి శేఖర్ ఎగ్గడి నర్సింలు ఎగ్గడి బాబు మొయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం

**- చేగుంట రైల్వే గేట్ అండర్ పాస్ తాత్కాలిక రవాణా పరిశీలన**



మెదక్జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 ఫిబ్రవరి

ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించడానికి పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం చేగుంట రైల్వే గేట్ అండర్ పాస్ నిర్మాణం భాగంగా తాత్కాలికంగా వాహనదారుల కొరకు రహదారిని చేగుంట తాసిల్దార్ చేగుంట ఎస్సైతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేగుంట-వడియారం రైల్వే గేటు వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు నడుస్తున్నాయని ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. తాత్కాలిక రోడ్డు వారం రోజుల్లో పూర్తవుతున్న తరుణంలో ట్రయల్ రన్ నిర్వహించి ప్రజల సురక్షిత రవాణా పునరుద్ధరించే దిశగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ ఎస్ హెచ్ ఓ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం

**- బి.ఆర్.ఎస్ అభ్యర్థుల గెలుపులో మహిళలు కీలకం కావాలి**
**- 13వ డివిజన్ అభ్యర్థి కంజర్ల రేణుక**



కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి7(తెలంగాణ పత్రిక)

కార్పొరేషన్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. 13వ డివిజన్ లో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. అభివృద్ధి , భవిష్యత్తు కోసం ఆలోచన చేసే బి.ఆర్.ఎస్ కి జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని, సమగ్ర అభివృద్ధి , మార్పు బి ఆర్ ఎస్ తోనే సాధ్యమని కంజర్ల రేణుక అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 13వ డివిజన్ ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ అభివృద్ధి కోసం ఏ పార్టీ కూడా చిత్తశుద్ధితో ఆలోచన చేయలేదని, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహాయ సహకారాలతో 13వ డివిజన్ సమగ్రాభివృద్దే ధ్యేయంగా, డివిజన్ ప్రజల సంక్షేమం ,బి ఆర్ ఎస్ లక్ష్యం గా మార్పు చేయాలనే సంకల్పంతో ఉన్న బి ఆర్ ఎస్ కి ఈ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి, కారు గుర్తుకు ఓటేసి ,బి ఆర్ ఎస్ కార్పొరేటర్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించాలి కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఆది బసవేశ్వరునికి విరాళాల వెల్లువ

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 7 ఫిబ్రవరి 2026



శ్రీరంగాపూర్ పట్టణ పరిధిలో గల ఆది బసవేశ్వర స్వామి ఆలయానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కుమ్మరి గోవిందు 5001 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. అలాగే శ్రీరంగాపూర్ పట్టణానికి చెందిన ఆటో స్వామి 3116 రూపాయలు ,కాళ్ల రాఘవేంద్ర, కాళ్ల శివ 2016 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులందరూ ఆలయానికి విరాళాలు ఇచ్చిన వారందరి కుటుంబ సభ్యులందరూ కూడా సుఖ సంతోషంగా జీవించాలని ఆది బసవేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## చెయ్యి విరిగిన విద్యార్థిని పరామర్శించిన రెడ్డిచర్ల శ్రీహరి



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 7 ఫిబ్రవరి 2026

మండల కేంద్రంలోని12వ వార్డు కి చెందిన అంజత్ కుమారుడు కానాయిపల్లి రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న ఆ విద్యార్థి ఆడుతుండగా కింద పడి చెయ్యి విరిగి వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాబు ను శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచెర్ల శ్రీహరి శనివారం పరామర్శించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు మన ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ గ్రామ అధ్యక్షుడు గోవిందు, రామచంద్రయ్య యాదవ్,బహుజన రమేష్, వార్డు మెంబర్ నవీద్, రామ రాజు, అబ్దుల్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు రైతులు ఆందోళన చెందొద్దు

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి.



చిలుకూరు ఫిబ్రవరి 07: ( తెలంగాణ పత్రిక )

మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధి ని శనివారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సందర్శించి యూరియా సరఫరాను మరియు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను గురించి రైతులతో మాట్లాడి సమస్యలను గురించి చర్చించారు. యూరియా కొరత అనేది లేదని జిల్లాలో కావలసినంత యూరియా అందుబాటులో ఉందని అవసరాన్ని బట్టి ప్రతి మండలానికి యూరియా పంపించడం జరుగుతుందని తెలియజేశారు. రైతులు ఆందోళన చెందకుండా అవసరమైనప్పుడు మాత్రమే యూరియా ని బుక్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. రైతులందరూ మండల పరిధిలోని ఎక్కడైనా యూరియాను ఆన్లైన్లో యాప్ ద్వారా బుక్ చేసుకుని 24 గంటల్లో తీసుకోవాల్సిందిగా రైతులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రశాంతి కుమారి, వ్యవసాయ అధికారి దేవ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు చంద్రశేఖర్, శిరీష, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## ప్రచారంలో దుసుకపోతున్న స్వతంత్ర అభ్యర్థిని సయ్యద్ ఖాజాబీ



కోదాడ ఫిబ్రవరి 07:( తెలంగాణ పత్రిక )

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు లక్ష్మీపురంలో స్వతంత్ర అభ్యర్థినిగా సయ్యద్ ఖాజాబీ,సామాజిక ఉద్యమకారుడు బషీరుద్దీన్ ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.వార్డులోని ప్రజలకు 10 మేనిఫెస్టో అంశాలను వివరిస్తున్నారు. ముఖ్యంగా ప్రతిరోజు ప్రతి ఇంటికి ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ తమ సొంత ఖర్చులతో అంటూ ప్రచారం నిర్వహిస్తూ తమ గుర్తు అయినటువంటి. గౌను గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను,ప్రతి అవ్వకు అక్కకు అన్నకు పలకరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

- గత పాలకుల అసమర్థత వల్లే అంతర్గత రోడ్లు అభివృద్ధి జరుగలేదు
- 2వ డివిజన్ బి.ఆర్. ఎస్ అభ్యర్థి చందు

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి7(తెలంగాణ పత్రిక)



2వ డివిజన్ చందు విస్తృత ప్రచారం చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న నన్ను గెలిపించి ఆశీర్వదించాల్సిందిగా కోరారు. డివిజన్లలో మద్దతు గా గడప గడపకూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు.రాబోయే రోజుల్లో ఇంకా అనేక పథకాలు అమలులోకి తెచ్చి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలి అన్నారు. అందరికి అందుబాటులో ఉంటాను అని ఏ సమస్య అయినా పరిష్కరిస్తాను అని అన్నారు.ఈ కార్య క్రమంలో డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారమ్లో దూకుడు పెంచిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 ఫిబ్రవరి

మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచారమ్లో దూకుడు పెంచారు. శనివారం నాడు ఉదయం 9:00 గంటల నుండి మెదక్ పట్టణంలో 24,26,27, 28,29,30,31,15,11,12,13 వార్డుల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.24వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అంకం చంద్రకళకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి అభ్యర్థి అంకం చంద్రకళ రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు అదేవిదంగ 31 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి (ఆర్కే) రామగిరి. శ్రీనివాస్ కు మద్దతుగా 26 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మ్యాదరి దీపక్ కుమార్‌ను పట్టణంలోని 27,28 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అస్తరిగళ్ల పల్లె రాణి బాలరాజ్, బండి పూజ నరేష్ లకు గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.



ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## మిషన్ పదవ తరగతి పోస్టర్‌ను ఆవిష్కరించిన

- జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ పదవ తరగతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి శనివారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన “మిషన్ పదవ తరగతి” కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. మన జిల్లాలోని 111 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండవ స్థానానికి రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల టాపర్లకు రూ.1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాల టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని , విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం సైదేశ్వర రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిధులు శ్రీహరిరావు, మేనేజర్ ఉపేందర్, ఎగ్జిక్యూటివ్ జగదీష్, సంబంధిత సిబ్బంది, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పోలీసు విధులలో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి

- సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలి.
- చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 07



శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన పరేడ్ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేంధర్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంలో సిబ్బందికి క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వం మరియు ఆరోగ్యం పరిరక్షణపై సూచనలు చేశారు. ప్రతి పోలీసు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, విధులలో నిర్లక్ష్యం చేయవద్దని, శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా, మానసిక ధైర్యం మరియు చట్టపరమైన అవగాహన కూడా అవసరం అని వెల్లడించారు. చట్టం ప్రతి ఒక్కరికి సమానంగా అమలులో ఉండేలా చూడాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న వారికి ఎలాంటి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. విధులను నిర్వర్తించే సమయంలో చెడు అలవాట్లను దూరంగా ఉంచుకోవాలని, సమర్థవంతంగా సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, మెదక్ రూరల్ సీఐ జర్జ్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, డిసిఆర్బిఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, ఆర్ఐలు శైలెందర్,రామకృష్ణ, ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- కొలత ప్రకారం వంటలు చేయలేదని మండిపాటు
- ఎస్ఓ పై చర్య తీసుకోవాలని డీ ఈ వో కు ఆదేశం

నంగునూరు, ఫిబ్రవరి 7(తెలంగాణ పత్రిక):



నంగునూరు మండలంలోని నర్మెటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. రాత్రి భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, బీర్నిస్ కూర, సాంబారు, టమాటా చట్నీ, పెరుగు పరిశీలించారు. బీర్నిస్ కూర, చట్నీ ఎంత పరిమాణం వండారో తూకం వేశారు. చట్నీ మరింత రుచి కావడానికి పలు సూచనలు చేశారు. దగ్గరుండి విద్యార్థులకు చట్నీ వండించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ చెక్ చేశారు. చేసిన వంటలకు రిజిస్టర్లో రాసిన సరుకులు, కూరగాయలకు అస్సలు పొంతన లేదని అసహనం వ్యక్తం చేశారు. రోజు ఇలాగే ఇష్టానుసారంగా వంట చేస్తే ఉపేక్షించేది లేదని మండిపడ్డారు. కొలత ప్రకారం వండ లేదనీ రికార్డ్ తప్పుల తడకగా రాసినందుకు గాను ఎస్ఓ పై తీసుకోవాలని డీఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు, కూరగాయలు పంపిణీ చెయ్యాలని చెప్పారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం పిల్లలందరికీ సరిపోయే విధంగా రుచికరంగా వండాలని ఆదేశించారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని చెప్పారు.కాలం చెల్లిన సరుకులు వాడకూడదని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఆహారం బాగా తినాలని చెప్పారు. ఆటలు బాగా ఆడాలని సూచించారు.శారీరకంగా దృఢంగా ఉంటే మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు.

## ఆశీర్వదించి గెలిపించండి 9వార్డ్ అభ్యర్థిని నిమ్మ రుక్మిణి

దుబ్బాక, ఫిబ్రవరి07(తెలంగాణ పత్రిక):

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 9వ వార్డ్ ఓటర్ మహాశయులంతా ఏసీ కూలర్ గుర్తుపై ఓటేసి తనను భారీ మెజార్టీ తో గెలిపించాలని వార్డ్ స్వతంత్ర అభ్యర్థిని నిమ్మ రుక్మిణి కోరారు. శనివారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డ్ లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డ్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తానన్నారు. తనను ఆదరించి ఆశీర్వదించి గెలిపిస్తే వార్డ్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని వార్డ్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ





- అత్యాధునిక టెక్నాలజీలో దేశంలోనే మొదటిది
- రాష్ట్రంలో పండిన ఆయిల్ ఫామ్ పంటను ప్రాసెస్ చేసే సామర్థ్యం
- 120 మెట్రిక్ టన్నుల ప్రాసెస్ సామర్థ్యం
- వ్యర్థాలతో నాలుగు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం
- ఉత్తర తెలంగాణకు వర ప్రదాయిని
- ఆయిల్ రిఫైనరీ యూనిట్ కు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి
- తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి

నంగునూరు, ఫిబ్రవరి 7(తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పండిన ఆయిల్ ఫామ్ పంటను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డితో కలిసి నంగునూరు మండలం నర్మెటలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన ఫైల్ సంతకం పెట్టామన్నారు. దేశంలోనే అత్యాధునిక టెక్నాలజీతో నర్మెటలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని నిర్మించినట్లు తెలిపారు. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల చివరిలో గాని వచ్చే నెల మొదటి వారంలో గాని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు అవసరమైన తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించినట్లు చెప్పారు. ఫ్యాక్టరీలో దాదాపు అన్ని పనులు పూర్తయ్యాయని అన్నారు. ఆయిల్ ఫామ్ పిప్పి తో కూడిన వ్యర్థాలతో నాలుగు మెగావాట్ల కెపాసిటీ గల విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ పూర్తవుతోందని చెప్పారు. పనులు మొత్తం పూర్తిగా గానే ఫ్యాక్టరీ ప్రారంభించడానికి ముఖ్యమంత్రి సమయం కోరుతామన్నారు. ఫ్యాక్టరీలోనే మూడు రోజుల పాటు రైతు మేళా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆయిల్ ఫామ్ పంటలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేసి వ్యవసాయ యాంత్రీకరణ, అధునాతన వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శన చేపడతామని తెలిపారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులచే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

**120 మెట్రిక్ టన్నుల ప్రాసెస్ ఉత్తర తెలంగాణకు వరప్రదాయిని**

నర్మెటలో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ లో 120 మెట్రిక్ టన్నుల వరకు గెలలను ప్రాసెస్ చేసే అవకాశం ఉందన్నారు. ఈ ఫ్యాక్టరీ ఉత్తర తెలంగాణకు వరప్రదాయనిగా మారుతుందన్నారు. ఒకటిన్నర సంవత్సరంలోనే ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రాంభిన రోజు ఆయిల్ ఫామ్ గెల ఒక మెట్రిక్ టన్నుకు రూ.12 వేలు మాత్రమే అని చెప్పారు. ప్రస్తుతం రూ.24,456లకు పెరిగిందన్నారు. మన రాష్ట్రంలో నిర్ణయించే ఆయిల్ ఫామ్ గెలల ధర దక్షిణ భారత దేశంలో అమలవుతుందన్నారు. రాష్ట్రంలో మూడు, నాలుగు సంవత్సరాల నుండి ఆయిల్ ఫామ్ తోటలను పెంపకం పెరిగిందన్నారు. ఈ తోటల నుంచి పంట చేతికొచ్చే సమయానికి ఫ్యాక్టరీ అందుబాటులో దీని నిర్మాణాన్ని వేగంగా వేగంగా చేపట్టామన్నారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి ప్రారంభించడంతో పాటు ఆయిల్ రిఫైనరీ యూనిట్ నిర్మించడానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. దేశంలో ప్రస్తుతం 12 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతోందన్నారు. దేశంలో 70 లక్షల ఎకరాలకు ఆయిల్ ఫామ్ పంట సాగు చేయవలసిన అవసరం ఉందన్నారు. సిద్ధిపేట జిల్లాలో 14 నుండి 15 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతోందన్నారు. రూ.లక్ష కోట్ల విలువైన పామాయిల్ ను ఇతర దేశాల నుండి మనదేశానికి దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ఎలాంటి నష్టం కలగజేయని ఆయిల్ ఫామ్ పంటను పండించేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు ఎవరినైనా పనుల పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ తోటను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆయిల్ ఫామ్ పంటలు పండిస్తున్నారని చెప్పారు. ఆయిల్ ఫామ్ రైతులకు ఎలాంటి మార్కెటింగ్ ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎకరాకు రూ.లక్ష పైన ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ ఫామ్ పంట ఒక్కటేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డైరెక్టర్, ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ భాష, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, ఆయిల్ ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

నంగునూరు, ఫిబ్రవరి 7(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండల పరిధిలోని అక్కెనపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో వంద సీట్లకు, ఏడు నుండి పదవ తరగతులలో మిగులు సీట్లకు ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ వెలువడిందని అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రధానాచార్యుడు మంద జానయ్య తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన అత్యుత్తమమైన బోధనతో పాటు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూల్లు ఏర్పాటు చేసిందని తెలిపారు. అక్కెనపల్లి మోడల్ స్కూల్ కార్పొరేటుకు దీటుగా ఫలితాలలో ఎనిమిది సంవత్సరాల నుండి శత శాతం సాధిస్తూ జిల్లాలోనే ముందంజలో ఉన్నదన్నారు. మోడల్ స్కూల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అనేక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, శుద్ధి చేసిన మంచినీరు, బాలికలకు హాస్టల్ వసతి, హై స్పీడ్ ఇంటర్నెట్ వంటి సదుపాయంతో కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతుల నిర్వహణ, అధునాతన ప్రయోగశాలలు ఉన్నాయన్నారు. ఎన్ ఎం ఎం ఎస్ కోసం ప్రత్యేక తరగతులు, ఇంటర్మీడియట్ విద్యార్థుల కు అప్సెట్, నీట్, ఐఐటీ, జేఈఈలో ర్యాంకులు సాధించేందుకు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, జటాధర ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తొమ్మిదవవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ అపారెల్ , హెల్త్ కేర్ వంటి వృత్తి విద్య కోర్సులలో శిక్షణ ఇస్తామన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పిస్తున్నట్లు తెలిపారు. సకల సౌకర్యాలతో కూడిన తరగతి గదులు విశాలమైన లైబ్రరీ, సబ్జెక్టుల వారిగా ప్రయోగశాలల సదుపాయం ఉందన్నారు. నిరంతరం సీసీ కెమెరాల ద్వారా తరగతి గదులను, పాఠశాల ప్రాంగణాన్ని పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. విద్యార్థులకు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. స్కూల్ విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్ లో చక్కటి శిక్షణ ఉంటుందన్నారు. జాతీయ స్థాయిలో ఏంపికైన పీఎం శ్రీ స్కూల్ కావడంతో ప్రతి సంవత్సరం ఉచిత విజ్ఞాన యాత్రలు, కరాటే యోగ వంటి రంగాలలో అనుభవం కలిగిన టీచర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సాయిల్ టెస్టింగ్ లో ట్రైనింగ్ ఇవ్వడం వంటివి అక్కెనపల్లి మోడల్ స్కూల్ లోని ప్రత్యేకతలని తెలిపారు.

**ప్రవేశ పరీక్ష షెడ్యూల్**

విద్యార్థులు www.tgms.telangana.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఓసీ విద్యార్థులు పరీక్ష ఫీజు 200 రూపాయలు చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ




మరియు పీడబ్ల్యూడీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు 125 రూపాయలు చెల్లించాలి. ఫిబ్రవరి 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 9 వ తేదీ నుంచి హాల్ టికెట్ల డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 18న పరీక్ష ఉదయం 10 నుంచి 12 వరకు, ఆరో తరగతి, మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు , 7 నుంచి పదో తరగతి వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్కెనపల్లి మోడల్ స్కూల్లో పరీక్షా కేంద్రం ఉంటుందన్నారు. నంగునూరు మండల పరిసరాల లో అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానాచార్యుడు జానయ్య తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం

- సిద్ధాశ్రమం నిర్వాహకులు సరళా మాత

నంగునూరు, ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ లోని సిద్ధాశ్రమం నిర్వాహకులు సరళామాత పేర్కొన్నారు. సోమవారం సిద్ధాశ్రమం అధ్యక్షుడు బండారు ప్రసాదరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సరళామాత మాట్లాడుతూ సిద్ధాశ్రమం తో పాటు, వెల్కటూరులోని గోకుల్ ఆశ్రమం ఆధ్వర్యంలో ఇప్పటికే వెల్కటూరు లోని మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, బక్రిచెప్యాల మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ముంద్రాయిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మగ్దుంపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వారంలో ఒకరోజు పౌష్టికాహారాన్ని గత రెండేళ్లుగా క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ వ్యవస్థాపకులు మధుసూదనార్యుల ప్రథమ జయంతి సందర్భంగా నంగునూరు మండలంలోని జేపీ తాండ, అప్పలాయ చెరువు, సిద్ధన్నపేట, రాంపూర్ ప్రాథమిక పాఠశాలలకు ఈ పౌష్టికాహారం పథకాన్ని విస్తరించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి భక్తులు తమ వంతు సేవలను అందించాలని కోరారు. తమ ఆశ్రమం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సామాజిక సేవా



కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్, మాజీ సర్పంచులు అచ్చిన మల్లయ్య, కడారి ప్రభాకరరెడ్డి, బిజెపి నాయకులు వాసరి యాదమల్లు, మంత్రి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్ పోటీలకు ఎంపిక

- సిద్ధిపేట పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రాజెక్ట్



నంగునూరు, ఫిబ్రవరి 7(తెలంగాణ పత్రిక):

ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, అనుబంధ ఇంజనీరింగ్ విభాగంలో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజగోపాలపేట లోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించింది. ఈ నెల 6వ తేదీన సిద్ధిపేట పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన పోటీలలో ప్రదర్శన ఈ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది. ఈ టెక్ ఫెస్ట్ లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఎనిమిది పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం ఎనిమిది ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. ఈ పోటీలకు వై రాజు సమన్వయకర్తగా వ్యవహరించారు. జరిగిన ఈ పోటీలకు కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఇ.మల్లికార్జున్ పటాన్ చెరువు బియస్ఎన్ఎల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చైతన్య న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో సిద్ధిపేట పాలిటెక్నిక్ విద్యార్థులు మొదటి స్థానం, నారాయణఖేడ్ పాలిటెక్నిక్ విద్యార్థులు రెండవ స్థానం, గజ్వేల్ పాలిటెక్నిక్ విద్యార్థులు మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా సృజన టెక్ ఫెస్ట్ పోటీలలో మొదటి స్థానం పొందిన సిద్ధిపేట పాలిటెక్నిక్ విద్యార్థులను ఎలక్ట్రానిక్స్ శాఖధిపతి వై రాజును మరియు ప్రాజెక్ట్ గైడ్ రాజమౌళిని ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్, వివిధ విభాగ అధిపతులు అభినవ్, షెహబాజ్, రాజు, ఎ.ఓ.రాజేశ్ అధ్యాపక, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## రామంచ విద్యార్థుల విహారయాత్ర

- రంగనాయక స్వామి దర్శనం
- రంగనాయక సాగర్ ప్రాజెక్టు సందర్శన
- సహపంక్తి భోజనాల్లో పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు



చిన్నకోడూరు/సిద్దిపేట, ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారంకు విహారయాత్రకు వెళ్లారు. చందులాపూర్ లోని రంగనాయక స్వామిని దర్శించుకున్నారు. ప్రాజెక్టును సందర్శించి విశేషాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాటలతో ఆనందం పారవశ్యంలో మునిగి మునిగి పోయారు. వనభోజనాల తరహా సహపంక్తి భోజనాల్లో సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యంసాని వెంకట సురేశ్ కుమార్, సర్పంచ్ భవాని నవీన్ కుమార్, ఉపసర్పంచ్ పావని తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు భారతమ్మ, రమ, సంతోష, సుమలత, ఉపాధ్యాయులు సునీత, అబేద బేగం, నాగమణి, వాణి, స్వరూప, వరప్రసాద్, యాదయ్య తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలకు చేరబోతున్న కేంద్ర నిధులు

భిక్కనూరు ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు పట్టణ కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంకు వచిన జిల్లా పంచాయతీ అధికారి మురళి గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు, ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ కమిషన్ సంబంధిం చిన గ్రాంటు రేపటిలోగా గ్రామపంచాయతీ ఖాతాలో జమ కానున్న నేపథ్యంలో, చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలని, నిధులు జమ అయిన వెంటనే ప్రాధాన్యతా పనులకు బిల్లులు క్లియర్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని టెలికాన్ఫరెన్స్ ఎంపీ ఓలకు సూచనలు చేశారు,ముఖ్యంగా పారిశుధ్యం,త్రాగునీరు,వీధి దీపాలు,మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన పనులకు చెల్లింపులు సకాలంలో జరగాలని పేర్కొన్నారు,గ్రామపంచాయతీలో ఆర్థిక పారదర్శకత పాటించాలని, ఖర్చుల వివరాలను వెంటనే నమోదు చేయాలని,నిధుల వినియోగంలో నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా బాధ్యతయుతంగా వ్యవహరించాలని ఆయన హెచ్చరించారు, ఈ సూచనలతో గ్రామస్థాయిలో అభివృద్ధి పనులు మరింత వేగం పుంజుకుం టాయని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ క్రమంలో భిక్కనూరు గ్రామ పంచాయతీ ఈవో మహేష్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బిరువా బహుకరణ



చిలుకూరు ఫిబ్రవరి 07: ( తెలంగాణ పత్రిక )

చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇనుప బీరువాను కీర్తిశేషులు పాయిలి చంద్రయ్య, సైదమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు సత్యనారాయణ బహుకరించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పాఠశాలలోని అవసరాలకు తనవంతు సహాయార్థం గా బిరువాను అందించటం జరిగిందని పాఠశాల అవసరాలకు భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివకుమారి, ఎఎపిసి చైర్మన్ వెంకటరమణ, పిఇటి బ్రహ్మారెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాయిలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ కేటీఆర్ బహిరంగ సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7.

కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ నాయకులు మండలంలోని వివిధ గ్రామాల నాయకులు నినాదాలు చేస్తూ తేల్ల రవికుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీతో బాన్సువాడ లోని కేటీఆర్ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తేల్ల రవికుమార్ మాట్లాడుతూ బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోటగిరి నుండి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీగా వెళ్లడం జరుగుతుందన్నారు.రాబోయే రెండున్నర సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయిందని ఎద్దేవా చేశారు.బాన్సువాడ మునిసిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎత్తోండ మాజీ ఎంపీటీసీ ఫారుక్ శంకర్ గౌడ్ గంగా ప్రసాద్ గౌడ్ కప్పసంతోష్ దేవేందర్ జలాల్ కోటగిరి మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలోని జీఎం కార్యాలయాన్ని సందర్శించిన నాగ శేఖర్, లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7

శనివారం కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల పర్సనల్ డిపార్ట్మెంట్ కు నూతనంగా అదనపు బాధ్యతలు స్వీకరించిన నాగ శేఖర్, లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కొత్తగూడెం ఏరియా సందర్శించారు. ఈ సందర్భంగా వారిని పర్సనల్ డిపార్ట్మెంట్ ఏజీఎం జివి మోహన్ రావు గారు శాలువాతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎల్ఈఓ మాట్లాడుతూ కొత్తగూడెం సత్తుపల్లి ఏరియాలకు నూతనంగా వారు ఎల్వియుగా బాధ్యతలు స్వీకరించారని అందులో భాగంగా ఈరోజు కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్ పర్సనల్ డిపార్ట్మెంట్ సందర్శించడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ ఎజిఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు కొత్తగూడెం సత్తుపల్లి ఏరియాలోని వివిధ మైన్స్ డిపార్ట్మెంట్ వివరాలను పర్మనెంట్ ఉద్యోగుల కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలను ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎజిఎంతో పాటు ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు డివైపిఎం జి. హరీష్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతిన్ హుస్సేన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె

- లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి.....సిఐటియు

మాదుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 7:(తెలంగాణ పత్రిక):-



కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 10 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం సమ్మె ప్రచార కార్యక్రమంలో భాగం గా మదుగులపల్లి గ్రామపంచాయతీ కార్మికుల తరుపున ఎంపీఓ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతు న్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విభజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు కొలగొట్ల రాజశేఖర్ రెడ్డి వెంకన్న జానీ కోడి రెక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ఘనంగా స్వాగతోస్తవ వేడుకలు

కోదాడ : ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక)



కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి నులు, ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఘనంగా స్వాగతోస్తవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ పాల్గొని విద్యార్థినులనుద్దేశించి మాట్లాడారు.సీనియర్ విద్యారర్థిను లు, జూనియర్ విద్యార్థి నులకు మార్గదర్శకంగా ఉండాలని అలాగే, జూనియర్ విద్యార్థినులు, సీనియర్ విద్యార్థినులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని అన్నారు.కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు వేలాదిమంది విద్యార్థినులు ఉన్నత విద్యలు పూర్తిచేసి దేశ విదేశాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో ఉన్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడు తూ కళాశాల యాజమాన్యం విద్యార్థినులకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నత ప్రమాణాలతో కల్పించిందన్నారు. కళాశాల విద్యార్థినులు అన్ని రకాల సౌకర్యాలు వినియోగించు కోవాలన్నారు.కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు మాట్లాడుతూ, బీటెక్ విద్యార్థినులు మొదటి సంవత్సరం నుండే ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగా ధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, శివాజి, లక్ష్మణ్, అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమతో సేవలు అందించాలి

- వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్

నార్సింగి ఫిబ్రవరి 07 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.అనంతరం ఆస్పత్రి రికార్డులను,వైద్యం కోసం వచ్చే అవుట్ పేషెంట్ రికార్డులను, ల్యాబ్ రికార్డులను పరిశీలించారు.జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పైన రివ్యూ చేశారు.ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగేలా సిబ్బంది చొరవ చూపాలన్నారు.బాధలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమతో ఉత్తమంగా సేవలు అందించాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పై సిబ్బంది ప్రత్యేక కృషి చొరవ చూపాలని సూచించారు.ఆరోగ్య కేంద్ర సిబ్బంది పని తీరు పరిశుభ్రత పై ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీరామ్ సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యారోగ్య అధికారి డాక్టర్ రేఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. రవి కుమార్,పీ.హెచ్.ఎన్.ఓ రేణుక, హెచ్.ఈ.ఓ శ్రీనివాస్,హెచ్.ఎస్ ఉమారాణి ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని స్పష్టం చేశారు. కేవలం అసూయతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వారిని ఎప్పుడో తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన మీడియా సమావేశంలోతుమ్మల నాగేశ్వర్ రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ కులగణన చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా ప్రకటించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకునే నేడు కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కులగణన చేపట్టబోతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 13,000 కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని ఆయన వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతాంగం, పేదలు, నిరుద్యోగులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ , పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రచారం చేశారు, కానీ ప్రజలు తమ ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించి వారికి బుద్ధి చెప్పారు' అని తుమ్మల గుర్తు చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలు సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో సహకరించకపోయినప్పటికీ, అవసరమైతే తల తాకట్టు పెట్టయినా సరే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు. తాము చేసే పనులే తమకు రక్షణ అని, కాంగ్రెస్ పార్టీ ఎవరి విమర్శలకూ బెదరదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు.

## 60 సీట్లున్న బస్సులో 100 మంది ఎక్కితే గొడవలు కావా

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. అయితే ఉచిత బస్సు పథకంతో మహిళలు ఘర్షణలకు దిగుతున్నారంటూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. 60 సీట్లు ఉన్న బస్సులో 100 మంది ఎక్కితే గొడవలు కావా అని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేయడం సరికాదని అన్నారు. బియ్యం తక్కువ ఉన్నా తినేవాళ్లు ఎక్కువగా ఉన్న చందంగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ తమ ప్రభుత్వం క్రమంగా అన్ని హామీలను నెరవేరుస్తోందని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కో వార్డుకు రూ.8 కోట్లు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే రూ.300 కోట్లు తీసుకువస్తానని అన్నారు. 2013లో 5,500 మందికి ఇంటి స్థలాలు ఇచ్చానని గుర్తు చేశారు. గత పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తన భార్య ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందని ప్రకటించారు. తాను కాంగ్రెస్ పార్టీ కోసం తెలంగాణ మొత్తం తిరుగుతానని అన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# సంగారెడ్డి పట్టణ 38వ కౌన్సిలర్ల సమావేశం టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని గంజి మైదానంలో మున్సిపల్ ఎలక్షన్ల సమావేశంలో 38మంది కౌన్సిలర్లు గెలవాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. సంగారెడ్డికి వచ్చినటు వంటి పెద్దలు మరియు రాహుల్ గాంధీ మరియు కర్ణాటక పెద్దలు సంగారెడ్డికి రావడం జరిగినది వచ్చినప్పుడు నుంచి అందరికీ లాభం చేకూరేలా చేశారని ఆయన తెలిపాడు. ఇచ్చిన వాగ్దానాలలో బస్సు ఒకటి. ప్రతి ఏంటి ఆడపడుచులకు ఫ్రీ బస్సు ఇవ్వడం వల్ల అందరికీ లాభం చేకూరింది, ఇలాంటి అప్పుడు కొంతమంది గిట్టని వారు ఫ్రీ బస్సు బెట్టి కొట్లాటలు పెట్టారని అనుకుంటున్నారు కానీ అది అందరికీ లాభం చేకూరేలా రేవంత్ రెడ్డి సర్కార్ చేసింది గణతే అని చెప్పుకోవచ్చు. రేవంత్ రెడ్డి వచ్చి సంగారెడ్డిలో వాగ్దానాలు చేసి అన్నింటిలోనూ ఇక రెండో మూడో మిగిలాయి కాబట్టి వాటిని కూడా సమంజేసి ఆలోచనలు ఆయన ఉన్నారు కనుక ఇప్పుడు మనత జరగవలసిన ఎన్నికలు మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయి కాబట్టి, సన్న బియ్యం రేవంత్ ఇచ్చిన నైవేద్యం. అలాగే 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, అలాగే 500 కి గ్యాస్ సిలిండర్, ఇక రెండు మూడు మిగిలి ఉన్న వాటిని కూడా చేసే ఆలోచనలో ఉన్నాడు ఆయన రేవంత్ రెడ్డి. ఒకేసారి అన్నం వండి పెట్టాలంటే ఎవరి తరం కాదు మెల్లగా మెల్లగా ఒక్కొక్క పని చేయడం ఆయన నైజాం అని తెలియజేశారు. సంగారెడ్డికి మల్లికార్జున్ కార్ గేను తోలుకొచ్చిన ఘనత కూడా అతనికే దక్కిందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క రానికి సమస్య ఉంటుంది దాన్ని పరిష్కరించుకునే దిశలో మనం పని చేయాలని ఆయన తెలియజేశారు. ఇక సంగారెడ్డి మున్సిపాలిటీకి వస్తే 38 వార్డుల్లో 38 మంది గెలిచినట్లయితే ఒక్కొక్క వాడుకు ఎనిమిది కోట్ల చొప్పున రేవంత్ రెడ్డి గారికి సీఎం తో మాట్లాడి ఇప్పిస్తానని వాగ్దానం చేశారు జగ్గారెడ్డి. అయితే 38 వార్డులు కూడా కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగరాలని అలాంటప్పుడు మనం కూడా గర్వంగా చెప్పుకునే విధంగా సీఎంకు కానుకగా 38 సీట్లను ఇచ్చి మనకు వచ్చే పన్నును తీసుకొని మన వాడు అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. మోరీలు అని డ్రైనేజీ గాని, పాఠశాల పనులు గాని, వివిధ గ్రామాల్లో మరియు కాలనీలలో సిసి రోడ్లు గాని ప్రతి పనికి వాడుకోవచ్చని విజ్ఞప్తి చేశారు. మహిళలకు ఎక్కువ అవకాశం ఇచ్చి పురుషులకు తక్కువ అవకాశాలు వచ్చాయి కాబట్టి మహిళలు ఎక్కువ శాతం ఉన్నారు కాబట్టి 38 38 గెలవాలని పట్టుదలతో ఉండి




గెలిపించుకొని రావాలని ఆయన సూచించారు. ఇలాంటి అప్పుడు ఈ యొక్క సమావేశంలో మాట్లాడడం ముఖాముఖిగా సందుల్లో గొందుల్లో కాకుండా గంజి మైదాన్ లో అందరు సమక్షంలో చెప్పేది ఒకటే మనం చేసేది ఒకటే అని ఆయన తెలియజేశారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అందరూ కలిసికట్టుగా పనిచేసి 38 వార్డులు గెలిచేలా చూసుకోవాలని ఆయన సూచించారు. ఎలాంటి అభియోగాలు వచ్చినా ఇలాంటి సమస్యలు ఉన్న నేను చూసుకుంటాను కానీ గెలవవలసిన బాధ్యత మీ మీద ఉంటుందని తప్పకుండా గెలిచి నా దగ్గరికి వచ్చి సార్ గారు నేను ఎన్ని ఓట్ల మెజార్టీతో గెలిచాను నాకు ఇలాంటి పనులు ఇవ్వు అంటే నేను తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ఇప్పించే బాధ్యత నాది అని కంఠస్పదంగా ఆయన తెలిపారు. అంతకుముందు గొల్ల నరసయ్యను వెలిసి జగ్గారెడ్డి మీద పాట పాడించారు. మర్చిపోలేని ఆ యొక్క పాటను అందరూ నెమ్మర్ వేసుకుంటూ గొల్ల నరసయ్యను అందరూ అభినందించారు. ప్రతి పనులు ముందడుగు వేయాలి గాని వెనుకడుగు వేయకూడదు అని ఆయన సూచించారు ఆడవారైనా మగవారైనా ఎప్పుడు వెనకడుగు వేయరాదు ముందు చూపు ఉండాలని ఇలాంటి అప్పుడు అందరూ గెలిచే బాధ్యత తీసుకొని గెలిచి రావాలని సూచించారు. నిత్యం ప్రజల్లో తిరిగే నేను గల్లీలోనూ తిరుగుతున్నాను అలాంటప్పుడు ఇలాంటి వాడు నైనా గెలిపించుకునే సత్తా మనకు ఉంది కాబట్టి మా యొక్క బిడ్డ కూడా పార్టీ ప్రచారంలో పాల్గొంటుంది కాబట్టి అందరం కలిసికట్టుగా పోరాడి గెలుచుకోవాలని ఆయన సూచించారు.

# రోడ్డు ఇరు వైపులా చెట్ల పొదలు పెరిగి ఇరుకుగా మారిన రహదారి

**- వాహనదారుల ప్రాణాలను లెక్క చేయలేని వైనం**

**- ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యానికి స్పందించని స్థానిక అధికారులు**

**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 7 )**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి నుండి వయా దేశరాజ్ పల్లి గ్రామాల మీదుగా ఉప్పల్ కు వెళ్లే రోడ్డు చెట్ల పొదలతో ఇరుకుగా మారింది. ఈ రహదారిపై ప్రయాణించే వాహనాలకు, రైతుల ట్రాక్టర్ లకు చెట్ల కొమ్మలు తగలడంతో ప్రమాదాలకు గురవుతున్నామని ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి గుండా వెళ్లే బస్సు కు చెట్ల కొమ్మలు తగిలి బస్సు అద్దాలు పగలడమే కాక అందులో ఉన్న ప్రయాణికులకు కూడా చెట్ల కొమ్మలు తగిలి దెబ్బలు తాకడంతో ప్రయాణికులు గాయాల పాలవుతున్నారని ప్రజలు తెలిపారు. రోడ్డు ఇరుకు అవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదం ఉందని అంతేకాకుండా రోడ్డు బాగా గుంతలు పడి చెడిపోవడంతో వాహనదారులు భయం భయంగా ప్రయాణిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సమయంలో ఎలాంటి వార్త వినవలసి వస్తుందోనని వారు విచారం వ్యక్తం చేశారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు




స్పందించి వెంటనే రోడ్డు మరమతులు ప్రారంభించాలని, అలాగే రోడ్డుకి ఇరు ప్రక్కల ఉన్న చెట్ల పొదలను తొలగించాలని, స్నేహ సేవా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే వెంటనే కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ప్రజలు హెచ్చరించారు. కానిపర్తి, దేశరాజ్ పల్లి గ్రామాల సర్పంచులు చొరవ తీసుకొని అధికారులు వెంటనే స్పందించేలాగా చేయాలని పేర్కొన్నారు.

# హత్యాయత్నం చేసిన నిందితుడు లొంగబాటు

**- రిమాండ్ కు తరలింపు**

**ఆత్మకూర్: ఫిబ్రవరి 07, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నానికి సంబంధించిన కేసులో నిందితుడు పోలీసుల ఎదుట లొంగిపోయిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక సీఐ సంతోష్ ప్రాథమిక సమాచారం ప్రకారం, ఆత్మకూర్ గ్రామానికి చెందిన సంగె రాజీవ్ (44), కూలీ, తన కుటుంబ ఆస్తి వివాదం నేపథ్యంలో తన సవతి తల్లి సంగె ఈశ్వర (55) పై దాడికి పాల్పడినట్లు వెల్లడైంది. చిన్ననాడే తన తల్లి మరణించడంతో అతని తండ్రి సంగె ఈశ్వరను వివాహం చేసుకున్నాడు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆమె పేరిట సుమారు 1 ఎకరం 10 గుంటల భూమి కేటాయించబడింది. గత సంవత్సరం నిందితుని కుమార్తె వివాహ సమయంలో పసుపు కుంకుమల కింద 15 గుంటల భూమి ఇస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఇవ్వలేదని భావించిన నిందితుడు, ఆస్తి తనకు దక్కాలనే ఉద్దేశంతో హత్యాయత్నానికి పథకం రచించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో, బాధితురాలు ఇంటి తాళం తీస్తుండగా వెనుక నుండి సుమారు మూడు అడుగుల పొడవున్న తెల్లని నవారు పట్టాతో మెడకు బిగించి హత్యకు ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైంది. బాధితురాలి ముక్కు నుంచి రక్తస్రావం జరగడంతో ఆమె మృతి చెందినట్లుగా భావించిన



నిందితుడు అక్కడే వదిలి పారిపోయాడు. తరువాత తనపై కేసు నమోదైన విషయం తెలిసి, శనివారం స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయి నేరాన్ని ఒప్పుకున్నాడు. హత్యాయత్నానికి ఉపయోగించిన నవారు పట్టా తన ఇంటి వద్ద బాత్రూమ్ పక్కన దాచినట్లు చూపించగా, పోలీసులు దానిని స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన వస్తువు సుమారు మూడు అడుగుల పొడవు, ఒక ఇంచు వెడల్పుతో తెలుపు రంగులో ఉన్నట్లు నమోదు చేశారు. పోలీసులు సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టు ముందు హాజరు పరచగా, రిమాండ్‌కు పంపించినట్లు సిఐ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి ఏఎస్ఐ , సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి విస్తృత ప్రచారం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక**

భువనగిరి మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి భువనగిరి మున్సిపాలిటీలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రమోద్తో కలిసి 10 వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బింగి సురేష్ తరపున విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అనుభవజ్ఞులైన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# తల్లిదండ్రుల మరణంతో అనాధలుగా మారిన ఇద్దరు పిల్లలు

**- ఆపన్నల హస్తం కోసం ఎదురుచూపు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కట్ట శ్రీనివాస్ శనివారం రోజున అనారోగ్యంతో మృతి చెందాడు గత కొద్ది సంవత్సరాల క్రితం భార్య మరణించడంతో ఇప్పుడు వారి ఇద్దరు పిల్లలు కొడుకు కూతురు అనాధలుగా మారారు వీరికి ఉండడానికి ఇల్లు కూడా లేకపోవడంతో ప్రభుత్వం అందించిన డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటు జీవనం కొనసాగిస్తున్నారు పిల్లలు చిన్న వయసు కావడంతో తండ్రి శ్రీనివాస్ కుటుంబ భారాన్ని దినసరి పెయింటింగ్ వేస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చాడు విధి ఆడిన వింత నాటకంలో అతనికి ఇటీవల శ్వాస తీసుకోవడం ఇబ్బంది కలగడంతో అన్నా వదిన అప్పులు చేసి గుండె ఆపరేషన్ చేపించారు అయినా అతని ఆరోగ్యం కుదుట పడకపోవడంతో శనివారం ఉదయం ప్రాణాలు విడిచారు తల్లితండ్రులను కోల్పోయిన ఆ ఇద్దరు పిల్లలు జీవనం పుట్టెడు అప్పుల తో పాటు ఎలా బ్రతుకు ప్రశ్నార్ధకంగా మారిపోయింది పిల్లలను చూసి స్థానికులు కన్నీరు మున్నేరు అవుతూ దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.

# పంచాయతీ కారోబార్ ఆత్మహత్య...

**- కేసు నమోదు చేసిన పోలీసులు..**

**తెలంగాణ పత్రిక బోధన్. మండలం.ఫిబ్రవరి07 :**

నిజామాబాద్. జిల్లా బోధన్ మండలం పంచాయతీ కార్యదర్శి వేధింపుల వల్ల పంచాయతీ కారోబార్ నీరడి బాబు ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామానికి చెందిన నీరడి బాబు (38) బోధన్ మండలంలోని పెంటకుర్ద్ గ్రామములో బిల్ కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 5న ఉదయం బాబు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విష మించడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 06న శు క్రవారం బాబు మృతి చెందారు. మృతుడి భార్య నీరడి కవిత ఫిర్యాదు ప్రకారం.. పెంటకుర్ద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయభాస్కర్ గత కొంతకాలంగా తన భర్తను మానసికంగా వేధిస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఇంటి పన్నులు వసూలు చేసి ఇచ్చినప్పటికీ, లెక్కల్లో తేడాలు ఉన్నాయంటూ అందరి ముందు అవమానించారని, తన భర్త గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు. ఈ వేధింపుల వల్లే మనస్తాపానికి గురై తన భర్త ఆత్మహత్య చేసుకున్నారని, దీనికి సంబంధించి బాబు రాసిన ఆత్మహత్య లేఖ కూడా లభ్యమైందని ఆమె పేర్కొన్నారు. తన భర్త మృతికి కారణమైన పంచాయతీ కార్యదర్శి ఉదయభాస్కర్ పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని మృతుని భార్య కవిత దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# బోధన్.విజయ సాయి పాఠశాలలో 10.వ. తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం.






**తెలంగాణ పత్రిక బోధన్ మండలం.. ఫిబ్రవరి 7..**

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని విజయసాయి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమం పాఠశాల యజమాన్యం మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల వీడుకోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. సత్యవాణి భారతీయం 10వ తరగతి అనంతరం విద్యార్థులు చదువుతోపాటు అనేక రకాల రంగాలపై అవగాహన ఉండాలని విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించాలని విజయ సాయి విద్యార్థులు అంటే తెలివితో పాటు నైపుణ్యత గల విద్యార్థులను చెప్పుకోవాలని అలాగే విద్యార్థులు తల్లిదండ్రులను మరవకుండా అమ్మ నాన్న అనే పదాలు మాత్రమే వాడాలని మమ్మీ డాడీ పదాలు వాడకూడదని విద్యార్థులు భావితరాలకు బాటగా నిలవాలని తమ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల కరస్పాండెంట్. ఎస్. కృష్ణమోహన్ పిఆర్ఓ చక్రవర్తి పాఠశాల ఇంచార్జి ప్రసున్న సువర్చల మరియు విద్యార్థిని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా...

– 35వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి గంగామణి..



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 07..

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గంగామణి హనుమండ్ల చారి నాల్గవ రోజు 35వ వార్డులో జోరుగా ప్రచారం. బిజెపి అభ్యర్థి గంగామణి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానన బీజేపీ అభ్యర్థి ఔసలి గంగామణి హనుమాన్ చారి ఓటర్లను కోరారు. శనివారం బోధన్ పట్టణంలోని 35వ వార్డులో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటిం టికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఓటర్లను కలిసి బ్యాలెట్ పత్రాలు అందించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఒక సారి అవకాశం ఇవ్వాలన్నారు.గెలిపిస్తే వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానన్నారు.

## రమబాయి జయంతి ఘనంగా నిర్వహించిన యువజన సంఘం



తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి 7.బోధన్ మండలం:

బోధన్ మండలంలోని ఖండ్గాం గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో శనివారం రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, గారి సతీమణి రమబాయి, జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామ ప్రజలకు పండ్లు, తీపి పదార్థాలు పంపిణీ చేసి రమబాయి జన్మదిన రోజుని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక) న్యూస్...



ఈ నెల 9వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు మున్సిపల్ ఎన్నికల విధుల లో నిమగ్నమై ఉన్నందున, ఈ నెల 9న (సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# సంక్షేమ పథకాలు అర్హులకే చేరాలి

– లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ & చైర్మన్ బిక్షపతి యాదవ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ చేరాలనే ఉద్దేశంతో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి నిజాం పేట సర్కిల్ పరిధిలోని బండారి లేఔట్ లైబ్రరీ భవన్‌లో ఉచితంగా సంక్షేమ పథకాల నమోదు శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఆయుష్మాన్ భవ, సీనియర్ సిటిజన్ కార్డ్, ఈ-శ్రమ కార్డు, ఆసరా పెన్షన్తో పాటు ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమాలను నిర్వహించగా, దాదాపు 150 మందికి పైగా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ & చైర్మన్ బిక్షపతి యాదవ్ పాటు సచిన్, అమరేందర్, సుమన్ రావు, మల్లేశం, వెంకటేష్ ముదిరాజ్, వెంకట్రావు, పడాల వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయడం పక్కా

– ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్

సంగారెడ్డి ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



ఈ ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణ వ్యాప్తంగా పర్యటించాను. మొత్తం తెలంగాణ లో కాంగ్రెస్ హవా నడుస్తోంది అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తోంది. ఇందులో నాకు ఎలాంటి సందేహం లేదు. గత బిఅర్ఎస్ పాలనలో అంతులేని అవినీతి తో తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలుజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత 2 లక్షల రుణ మాఫీ,200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం, ఉచిత బస్సు, రేషన్ కార్డులు జారీ , ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో పేదలకు లబ్ధి జరుగుతోంది. బీజేపీ ఎక్కడైతే పోటీ చేస్తున్నదో అక్కడ అభివృద్ధి కంటే హిందూ, ముస్లింల మధ్య గొడవల పై పెట్టీ లబ్ధి పొందుతోంది. పఠాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్‌లో బీజేపీ వాళ్ళు జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ద్వాసం చేశారు. అసలు శివాజీనీ తిరిగి మనుగడలోకి తీసుకు వచ్చిందే జ్యోతి రావు పూలే పీశ్వాలు చరిత్రలో శివాజీ పేరు ఉందొద్ధని ఆయన సాహిత్యాన్ని ధ్వంసం చేస్తే జ్యోతో రావు పూలే నే ఛత్రపతి శివాజీ మహారాజ్ సమాధి ని కనిపెట్టి శివాజీ చరిత్ర ను విశ్వ వ్యాప్తం చేశారు. శివాజీ పేరు చెప్పుకుని రాజకీయాలు చేస్తున్న బీజేపీ శివాజీ చరిత్ర ను వెలికి తీసిన మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ ఇలా కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతోంది.రాముడు పేరు చెప్పుకొని రాజకీయాలుచేసే బీజేపీ నాయకులు రాముడి స్ఫూర్తిని మాత్రం వదిలేస్తున్నారు.టీఅర్ఎస్ నుండి బిఆర్ఎస్ గా పార్టీ పేరు మార్చుకున్నా ఆ పార్టీకి కలిసిరావడం లేదు. దేశ వ్యాప్తంగా ఎక్కడా అంబాసిడర్‌ను వాడటం లేదు. ఇక్కడ తెలంగాణలో సైతం ప్రజలు అంబాసిడర్ గుర్తును పక్కన పెట్టేశారు.

# అతి త్వరలోనే విజయపురి కాలనీలో అభివృద్ధి పనులు

– కాలనీలో విస్తృతంగా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక



ఉప్పల్ డివిజన్ విజయపురి కాలనీలో అతి త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అన్ని రకాల సమస్యలను అభివృద్ధి పనులను చేపడుతూ పరిష్కరించనున్నట్టుగా తెలిపారు కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి శనివారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి విజయపురి కాలనీలో విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజీ, సీసీ రోడ్డు, మంచినీటి సమస్యల గురుంచి కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు అతి త్వరలోనే సీసీ రోడ్లు, మంచినీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు అభివృద్ధి పనులను చేపట్టి సకాలంలో పనులు పూర్తి చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించనున్నట్టుగా ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు కార్యక్రమంలో డీఈ వెనీల్ గౌడ్,ఏఈ రాజ్ కుమార్, విజయపురి కాలనీ అధ్యక్షులు లింగారెడ్డి, దేవి రెడ్డి గారు, సుంకు శేఖర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ శ్రీపతి నరేందర్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల రాజేందర్ రెడ్డి,జంగా రెడ్డి,వెంకటేష్, ఎం శ్రీనివాస్ రెడ్డి ,ఎస్ మాధవరెడ్డి, కే మల్లారెడ్డి, రాణి,యమునా, అమృత, సుబ్బమ్మ, మస్తాన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,బిక్షం రెడ్డి, సుదర్శన్, జి వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బిక్షపతి,పి శ్రీనివాస్ రెడ్డి జంగారెడ్డి తుమ్మల రాజేందర్ రెడ్డి, కే శ్రీనివాస్, అల్లా బాషా నాగూర్ భాష, జాంగిర్,, సోమిరెడ్డి ,ఎన్ రాజేందర్, సల్ల ప్రభాకర్ రెడ్డి , బొమ్మజి రత్నం, లెక్కల అంజిరెడ్డి ,బెన్నీ భీమ్ సేన్, బడుగుల ఉపేందర్ యాదవ్, సుబ్బారెడ్డి, నాగు నాయక్, మోహన్ నాయక్ అన్వర్ పాషా ,కంచం మీద శ్రీనివాస్ ,సురేష్ యాదవ్, మౌలానా, చింతకింద శ్రీనివాస్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయం చేసుకోవాలి

– అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
– ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, తెలంగాణ పత్రిక



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ విధులపై ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల, వేములవాడలోని సీ నారాయణ రెడ్డి కళామందిరంలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కౌంటింగ్ రోజున ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా ఓట్లు లెక్కించాలని, రౌండ్ల వారీగా పూర్తి అయిన తర్వాత ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న అధికారులకు మినహా ఎవరికీ మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకువెళ్ళ కూడదని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకా లను తూచా తప్పకుండా పాటిస్తూ లెక్కింపు జరిగేలా చూడాలని సూచించారు. సంబంధిత రిపోర్ట్ లు ఎప్పటి కప్పుడు పంపాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విధుల పై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి లేనితో ఉద్యమిస్తాం

– సిపిఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7:

అధికారుల నిర్లక్ష్యం కారణంగా చిరు వ్యాపారులకు అన్యాయం జరుగుతోందని, నిజాంపేట్ సర్కిల్ రాజరికం కాదని, ఫ్యూడల్ వ్యవస్థ లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యమే నడవాలని సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రగతినగర్ అంబీర్ చెరువు వద్ద జీవనం సాగిస్తున్న చిరువ్యాపారులకు అన్యాయం చేయకుండా, చెరువు ను కబ్జాల నుంచి కాపాడి సమగ్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. "హైడ్రా కమిషనర్ ఎవ్వరితో మాట్లాడమంటూ కొందరు చెబుతుంటే అది ప్రజాస్వామ్యం కాదు. కమిషనర్ రాజు కాదు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే"అని ఆయన వ్యాఖ్యానించారు. అంబీర్ చెరువులో గుర్రపు డెక్కలు పెరిగిపోవడం వల్ల దోమల బెడద అధికమవుతోందని తెలిపారు. ఈ సమస్యలపై మొదటగా భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలోనే నిరసన కార్యక్రమం నిర్వహించామని, ఆ తర్వాత ఇతరులు కూడా నిరసనలు ప్రారంభించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నిజాంపేట్ బండారు లే ఔట్ మునిగినప్పుడు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అంబీర్ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వివేక్ కొంత మున్సిపల్ ఫండ్ కేటాయించినప్పటికీ మినీ ట్యాంక్ బండ్ మాత్రం కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. అప్పటి ప్రభుత్వంలో చోటా మోటా లీడర్లు చిరువ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేశారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొందరు కాంగ్రెస్ నాయకుల పేర్లు చెప్పుకుని వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిని ఆసరాగా చేసుకుని కొంత మంది బీఆర్ఎస్ నాయకులు అంబీర్ చెరువును అడ్డం పెట్టుకుని అధికారులకు చిరువ్యాపారులపై ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు. అంబీర్ చెరువుతో పాటు తుర్క చెరువు, పాపయ్య కుంట, కొత్త కుంట సహా బాచుపల్లి మండల పరిధిలోని అన్ని చెరువులు, కుంటలను కాపాడి అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. అభివృద్ధి ఒక వ్యక్తితో కాదని, అందరూ కలిసి చేస్తేనే సాధ్యమని స్పష్టం చేశారు. చిరువ్యాపారులు రెక్కాడితే గాని డొక్కాడని వర్గమని, వారికి ప్రత్యామ్నాయ సదుపాయాలు కల్పించిన తర్వాతే చెరువు ప్రాంతం నుంచి తరలించడం ప్రభుత్వ బాధ్యత అని డిమాండ్



చేశారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా ఉన్న గోపి ఐఏఎస్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ కోసం కోరగా సర్వే నెంబర్ 87లో స్థలం కేటాయించారని, అయితే స్థానిక ఎస్సీలు కోర్టు కేసు ఉందని చెప్పడంతో పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. అదే స్థలాన్ని ఇప్పుడు చేపల వ్యాపారులకు చూపించడం సరైంది కాదన్నారు. అధికారుల తీరును " చాటల తౌడు పోసి కుక్కలకి కొట్లాట పెట్టినట్లు" ఉందని విమర్శించారు. వెంటనే చిరువ్యాపారులకు న్యాయం చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# గజ్వేల్‌లో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7:

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ గా నియమితులైన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పార్టీ అభ్యర్థుల తరపున విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 8, 9, 10, 11, 12వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు కప్ప మమత, గూగుల్లోత్ 1విజయ, ఉపేందర్ రెడ్డి, గౌరపు స్వామి, శిరిన్ బేగం, వెల్దండ నరసింహ రెడ్డిలకు మద్దతుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గజ్వేల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ప్రజలను కోరారు. మల్లన్న సాగర్ ముంపు ప్రాంతాల ప్రజల సమస్యలపై స్పందిస్తూ, గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్ నిధులు, ఇతర మౌలిక వసతుల సమస్యలను గుర్తించి, ప్రభుత్వంతో చర్చించి



వాటిని పూర్తి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గజ్వేల్ పట్టణంలోని గౌడ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు.

# గడ్డపోతారంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం శంభీపూర్ క్రిష్ణ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7:

మున్సిపల్ ఎన్నికల్లో గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, ఇక్కడ బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి 6వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గండి స్వప్నకు మద్దతుగా శనివారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ప్రజలకు గుర్తుండిపోయాయని తెలిపారు. గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ



కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇన్ చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన ఓవర్‌లోడ్ వాహనాలు

- ప్రధాన రహదారులపై అతివేగంతో దూసుకుపోతున్న కలప వాహనాలు
- ఆర్‌టీఓ తనిఖీ కేంద్రాల తొలగింపుతో పెరిగిన నిర్లక్ష్యం

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 7, తెలంగాణ పత్రిక.

జిల్లాలో ప్రధాన రహదారులు రోజురోజుకూ ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా శక్తిని మించిన బరువుతో కలప తరలిస్తున్న వాహనాలు రహదారులపై నిర్భయంగా సంచరిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. ఓవర్‌లోడ్‌తో పాటు అతివేగంగా దూసుకుపోతున్న వాహనాల వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో రహదారులపై ఏర్పాటు చేసిన ఆర్‌టీఓ తనిఖీ కేంద్రాలు తొలగించిన అనంతరం ఓవర్‌లోడ్ వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు తెలుస్తోంది. తనిఖీలు లేకపోవడంతో వాహన యజమానులు నిబంధనలను పట్టించుకోకుండా, అధిక బరువుతో కలప వాహనాలను రోడ్లపైకి దింపుతున్నారు. ప్రధాన రహదారులపై ఈ వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, సాధారణ వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఇక ఓవర్‌లోడ్ వాహనాల వల్ల రహదారులు త్వరగా



దెబ్బతింటున్నాయని, ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారి భద్రత దృష్ట్యా ఆర్‌టీఓ అధికారులు వెంటనే ప్రత్యేక తనిఖీలు చేపట్టి, ఓవర్‌లోడ్ మరియు అతివేగ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తనిఖీ కేంద్రాలను తిరిగి ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై భారీ జరిమానాలు విధించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

# మున్సిపల్పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి





- ఎన్నికల పరిశీలకులు ప్రశాంత్ కుమార్

కామారెడ్డి, ఫిబ్రవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లామైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలని సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో పోలింగ్ తీరుతెన్నులను సూక్ష్మ స్థాయిలో పరిశీలించేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్ల కు ఆయా ప్రాంతాల పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకుంటేనే పోలింగ్ నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించగలుగుతారని తెలిపారు. ముఖ్యంగా పోలింగ్‌కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకుని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా చేరుకుందా లేదా పరిశీలించాలని, పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, మాక్ పోలింగ్ అనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అన్నది నిశితంగా గమనించాలని తెలిపారు. గమనించిన అంశాలను తక్షణమే జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల పై ఆరా తీయాలని, పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి , ఇతర పోలింగ్ సిబ్బంది విధులను గమనించాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టి సారించాలని, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందించిన శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. మాస్టర్ ట్రైనర్ తడ్వాయి శ్రీనివాస్ పోలింగ్ ప్రక్రియ, మైక్రో అబ్జర్వర్ల విధులుబాధ్యతలు, ప్రిసైడింగ్ అధికారులతో సమన్వయం, నివేదికల ప్రాధాన్యత తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో ఐక్య మున్సిపల్ ప్రచారం.

- హోరెత్తిన బీఆర్ఎస్‌టీడీపీ ర్యాలీలు
- దూసుకుపోతున్న కారుసైకిల్ కూటమి

అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 7, తెలంగాణ పత్రిక.



అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల వేళ పట్టణ రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి. బీఆర్ఎస్‌టీడీపీ కూటమి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. రెండు పార్టీల మద్దతుతో మున్సిపాలిటీ బరిలో నిలిచిన 22 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో షాప్ టూ షాప్, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వర రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, బరగడ కృష్ణా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, మండల నాయకులు జూపల్లి రామారావు, పద్మజ, కాసాని చంద్రమోహన్, నాని, కాట్రం స్వామిదొర, వగ్గెల పూజా, మోహన్ రెడ్డి, అంకత మల్లికార్జున రావు, చైర్మన్ అభ్యర్థి కాసాని నాగ శేష పద్మ, నారం రాజశేఖర్, మోటూరి మోహన్, జీవన రావు, సోయం వీరభద్రం, అఖిల్, శెట్టిపల్లి రఘురామ్, సోమని రమేష్ తదితరులు పాల్గొన్నారు. రెండు పార్టీల కార్యకర్తలు ఉమ్మడిగా ప్రచారంలో పాల్గొంటూ, పట్టణ అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. పట్టణ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని నాయకులు స్పష్టం చేశారు. వార్డుల వారీగా పర్యటిస్తూ ఓటర్లను నేరుగా కలుస్తున్న ముఖ్య నాయకులు, అభ్యర్థులు ప్రజల ఆదరణ పొందుతున్నారు. ఐక్యంగా సాగుతున్న బీఆర్ఎస్‌టీడీపీ ప్రచారం పట్టణంలో రాజకీయ ఉత్సాహాన్ని మరింత పెంచిందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విధులకు హాజరయ్యే వారు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కోసం సిద్ధం చేసిన ఫారాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, 8వ తేదీ ఆదివారం కూడా ఓటు హక్కు వినియోగించుకో వచ్చని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కునేవారు సంబంధిత ఫారాలు అన్ని జత చేసి తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. పరిశీలనలో నోడల్ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాత, నానమ్మలను గెంటేసిన మనుమడు .

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7 జగిత్యాల జిల్లా రాయికల్



మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన రాయి భీమయ్య (85),రాయి గంగరాజు( 80)అనే వృద్ధ తాత, నానమ్మ లను మనుమడు శివ కుమార్ కొట్టి ఇంట్లోంచి గెంటి వేయగాజిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. ఈ విషయంలో ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవి కాంత్ కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల పోషణ రక్షణ చట్టం కింద మనుమడు సాయికుమార్, కోడలు జల పై కేసు నమోదు చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో విలేకరుల కు నానమ్మ గంగరాజు తమ గోడు ను వినిపించారు. మా స్వార్జిత భూములు సైతం మరణించిన మా కొడుకు కు పట్టా చేయగా కోడలు తన పేరిట పట్టా చేయించుకున్నదని, మాకు తిండి, వైద్య ఖర్చులు పెట్టమంటే అనారోగ్యం తో ఉన్న నాభర్త కొట్టగా రొండి విరిగి నడవలేని స్థితిలో ఉండగా మమ్మల్ని మా స్వంత ఇంట్లోంచి గెంటి వేయగా మా చిన్న కూతురు రాధ వద్ద జీవనం గడుపుతున్నామని, మమ్మల్ని హింసలకు గురి చేసి వెళ్లగొట్టిన మా మనుమడు శివ కుమార్, కోడలు జల పై చర్యలు తీసుకుంటూ, మా స్వంత ఇంటిలో మేము ఉండేందుకు, మాకు పోషణ, వైద్యఖర్చులు మా మనుమడు, కోడలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలిని, ఆర్డీవో కు, ఎస్పీ కి ఫిర్యాదు చేశామని ఆ వృద్ధ తాత, నానమ్మలు తెలిపారు. ఆ వృద్దుల వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ అధికారులు రిటైర్డ్ తహసీల్దార్ పి. సి. హన్మంత్ రెడ్డి,నాయిని సంజీవ రావు, వెల్మల ప్రకాష్ రావు, సత్య నారాయణ తధితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి వాణిజ్య భవన్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం చేసిన టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**- ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

తెలంగాణ పత్రిక సూర్యాపేట ఫిబ్రవరి 7



సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులం అందరము కలిసి పనిచేస్తున్నాము. సూర్యాపేటను అని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఆర్యవైశ్య అభ్యర్థిని ప్రకటించడం జరిగింది. జగదీష్ రెడ్డి మంత్రిగా పనిచేసినప్పుడు 33 కోట్లతో నిర్మాణం చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎందుకు పనికిరాకుండా పోయింది. సూర్యాపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మార్కెట్ ని ప్రజలకు అనుకూలంగా మారుస్తాము. సూర్యాపేట మున్సిపాలిటీలో బీసీలకు 48% టికెట్ ఇచ్చాము ఎస్సీలకు 9 టికెట్లు ఇచ్చాము ముస్లింలకు ఆరు టికెట్లు ఇచ్చాము. అందరం కలిసిమెలిసి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేద్దాం అని పిలుపునిచ్చారు. మెయిన్ రోడ్ లో దుకాణాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం కల్పిస్తాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం ,ఉద్యోగాల కల్పన, ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రెండు లక్షల రుణమాఫీ , మహిళా సంఘాలకు రుణాలు, రైతులకు రైతుబంధు ఇస్తుంది అని గుర్తు చేశారు. 48వ వార్డులో ప్రజలకు అందుబాటు లో వుండే నాయకుడు, నీతి నిజాయితీ కలిగిన స్వచ్ఛమైన నాయకుడు, వెలుగు వెంకన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలి అని కోరారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ అభిలాష అభినవ్**

ఫిబ్రవరి 07, 2026-ఆదిలాబాద్:




జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్‌తో కూడిన వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. 2026-28 సంవత్సరాలకు గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియ నుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయని పేర్కొన్నారు. మీడియా యాజమాన్యాలు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఆ జాబితాలో ఉన్న అభ్యర్థులు https://ipr.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పిం చాలని కలెక్టర్ తెలిపారు.

## నేటి మహిళ సమాజానికి స్ఫూర్తి రమాబాయి



ముథోల్:07ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

నేటి మహిళ సమాజానికి స్ఫూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అని ఏఐపీఎస్ యూ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు గడపాలే పరమేశ్వర్ అన్నారు. శనివారం మండలంలోని తరోడ గ్రామంలో మాతా రామా బాయి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప శక్తిగా ఎదగడం వెనుక మాత రమాబాయి చేసిన త్యాగం వెలకట్టందని కొనియాడారు. భర్తను ఉన్నత చదువులు, సమాజం వైపు పోరాటం నడిపించిన దీరవనిత అని అన్నారు. మాతా రామాబాయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడపాలే శ్రీధర్, నితిన్, రాజారాం,మనోజ్ ప్రసాద్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ 128 జయంతి

ముథోల్:07ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముథోల్ లోని బుద్ధ నగర్ ఆధ్వర్యంలో శనివారం మాత రమా బాయి అంబేద్కర్ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాతా రమాబాయి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ బీఆర్. అంబేద్కర్ విజయం వెనుక మాతా రమాబాయి పాత్ర ఎం తో కీలకంగా ఉందన్నారు. అం బేద్కర్ చదువులకు డబ్బులు అవసరం ఉంటే కుమారుని ఆ రోగ్యం బాగాలేని సమయంలో నూ అంబేద్కర్ చదువుకు డ బ్బులు పంపించి చదువులు కొనసాగించేలా చొరవచూపిన గొప్ప త్యాగశీలి అన్నారు. బా బాసాహెబ్ చేపట్టిన ఉద్యమం లో ఎక్కడ ఆటంకాలు కలుగ కుండా సహకరించిన గొప్ప మహిళ అన్నారు. ఈ కార్యక్రమంలో జే.ప్రభాకర్ , మనోరంజన్,అశోక్,విశ్వంబర్, మహేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు

**- జర్నలిస్టుల పై దాడి చేసిన దోషులను వెంటనే శిక్షించాలి.**

కోదాడ : ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక)




డబ్బు పంపిణీ వీడియోలు చిత్రీకరించారనే ఆగ్రహంతో అభ్యర్థుల అనుచరుల ఘాతకం శనివారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా డబ్బు పంపిణీ జరుగుతున్న దృశ్యాలను వీడియోల రూపంలో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై అభ్యర్థుల అనుచరులు దాడికి పాల్పడిన ఘటన పట్టణంలో కలకలం రేపింది.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు పంపిణీ చేస్తున్న దృశ్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో జర్నలిస్టులు వీడియోలు తీస్తుండగా అడ్డుకునేందుకు కొందరు దుండగులు దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారు. ఈ దాడిలో పలువురు జర్నలిస్టులు గాయ పడినట్లు సమాచారం. ఈ ఘటనకు నిరసనగా బాధిత జర్నలిస్టులు కోదాడ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులపై దాడి ప్రజా స్వామ్యానికి ముప్పు అని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ జర్నలిస్టుల పై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# పట్టు పరిశ్రమను బలోపేతం చేయాలి

**- నూతన రైతులను ప్రోత్సహించాలి**

**- పట్టు పరిశ్రమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాష**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక):



పట్టు పరిశ్రమను మరింత బలోపేతం చేయాలని పట్టు పరిశ్రమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాష ఆ శాఖ ఉమ్మడి జిల్లా అధికారి ఇంద్రసేనారెడ్డిని ఆదేశించారు. శనివారం జిల్లాలోని చిన్నకోడూరు మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామంలో పట్టు రైతులతో మాట్లాడరు అనంతరం పట్టు తోటలను, షాకీ సెంటర్లను పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పట్టు పరిశ్రమ కోసం 16 కోట్లను విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో చెర్రీ కల్చర్ ను అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పట్టు పరిశ్రమ శాఖ నేటిది కాదని, రాజుల కాలం నుండి వచ్చే ఏకైక పరిశ్రమ అన్నారు. ప్రపంచం లోనే ఎక్కువ విలువైన పరిశ్రమ ఇది అన్నారు. రాష్ట్రంలో 3వేల ఎకరాల్లో పట్టు పరిశ్రమను సాగు చేయించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. నేటి వరకు 700 ఎకరాలు మాత్రమే సాగు అయిందన్నారు. జిల్లా అధికారులు జిల్లాలోని రైతులను ప్రోత్సహించి పట్టు పరిశ్రమ వైపు మళ్లించాలన్నారు. పట్టు పరిశ్రమలో అనేక లాభాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. పట్టు రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సబ్సిడీలను అందిస్తుందన్నారు. పలు సమస్యలపై రైతులు ఆమెకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సువర్ణ, బాలాజీ, రమేష్, జిల్లా పట్టు రైతుల సంఘం గౌరవ అధ్యక్షులు పి.నరసింహులు, జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల ఐలయ్య, రైతులు నర్సింలు శీను, రంగదాసు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పురపీఠం పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి ఎమ్మెల్యే బిఎల్ఆర్

**- గడప గడప ప్రచారం నిర్వహిస్తూ సంక్షేమ పథకాల ను వివరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**- గత పాలకుల అసమర్థత వల్లే పట్టణం అభివృద్ధికి నోచుకోలేదు**

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 7:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 42, 43, 44, 48, 27, 28, 24, 1, 2, 13 వార్డులలో ప్రచారంలో పాల్గొన్న మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేయమని కోరారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని వారు అన్నారు. మిర్యాలగూడ పుర పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసి మనకి అప్పగించారు. ఐనా కూడా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూ, నిరుపేదలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తుందని అన్నారు. కావున మనం అంతా ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమాలను పేదలకు అందిస్తామని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మిర్యాలగూడ మున్సిపాలిటీ లోని 48 వార్డులలో తమ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యులు అవ్వాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇస్నాపూర్‌లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో గోపిరెడ్డి రంజిత జైపాల్ రెడ్డి





పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ లభించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా గోపిరెడ్డి రంజిత జైపాల్ రెడ్డి బరిలోకి దిగినట్లు వారు తెలిపారు. బ్యాట్ గుర్తుతో పోటీ చేస్తున్న ఆమె ప్రజలకు వినూత్న హామీలతో ముందుకు వెళ్తూ స్థానికంగా విశేష ఆకర్షణగా మారారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి రంజిత జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను గతంలో బీఆర్ఎస్ పార్టీతో అనుబంధంగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నానని, అయితే ఈసారి టికెట్ దక్కకపోవడంతో ప్రజల మద్దతుతో స్వతంత్రంగా బరిలోకి దిగినట్లు తెలిపారు. పార్టీ కన్నా ప్రజలే ముఖ్యమని, ప్రజల సేవ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. గెలుపు సాధిస్తే వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పటిష్టత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అలాగే గతంలో ఈ ప్రాంతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు గుర్తు చేశారు. పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తోడ్పాటు, మహిళలు, యువత అవసరాల దృష్ట్యా పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటానని అన్నారు. పేద యువతుల వివాహాలకు రూ.25 వేల ఆర్థిక సహాయం, అంత్యక్రియలకు రూ.16 వేల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, యువత, వృద్ధులు, వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలపై నేరుగా స్పందించే కౌన్సిలర్‌గా పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని, అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన అందించడమే తన లక్ష్యమని చెప్పారు. అభివృద్ధి, సేవ, నిజాయితీతో కూడిన పాలన కోసం బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.

# జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రధమ చికిత్స కేంద్రం డిస్పెన్సరీ నీ ఏర్పాటు చేసిన జడ్జి జస్టిస్ టి మాధవి దేవి గారు

తెలంగాణ పత్రిక సూర్యాపేట ఫిబ్రవరి 7

సూర్యాపేట కోర్టుకు వివిద కేసుల కోసం హాజరయ్యే కక్షిదారులతో పాటు న్యాయవాదుల కొరకు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రం మరియు డిస్పెన్సరీని ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి తెలిపారు. శనివారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రం మరియు మెడికల్ డిస్పెన్సరీని జస్టిస్ టి. మాధవి దేవి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్బంగా జస్టిస్ టి. మాధవి దేవి మాట్లాడుతూ జిల్లా కోర్టులో వివిద కేసులలో హాజరయ్యే కక్షిదారుల తోపాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కొరకు కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో ఒక డ్యూటీ డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉంటారని, అత్యవసర చికిత్సతో పాటు దీనిలో 105 రకాల రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం ఫిజియోథెరపీ డాక్టర్ కూడా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి పర్వీన్ కౌసల్,



ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత, మొదటి జూనియర్ సివిల్ జడ్జి ఎన్. అపూర్వ రవళి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మంచాల మమతా, కోదాడ, తుంగతుర్తి, హుజూర్ నగర్ న్యాయమూర్తిలతో బార్ అసోసియేషన్ అద్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బిఆర్ఎస్ పార్టీల పై రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ ధ్వజం

కామారెడ్డి, ఫిబ్రవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ పాల్గొంటూ బిజెపి ఏమీ లేదని ప్రజలు అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళుతుందని ప్రజలు తమ వెంట ఉన్నారని ఆయన అన్నారు. శనివారం కామారెడ్డిలో జరిగిన పలు వార్డులలో రోడ్డు షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఆయనతోపాటు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. పట్టణంలోని 19, 20, 21, 22, 23, 24, 25 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ ఉధృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ అహంకారం వీడితేనే అభివృద్ధి సాధ్యం. స్థానిక ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. ఎమ్మెల్యే గారు గెలిచినప్పటి నుండి ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదు. గతంలో ఏమీ చేయని వ్యక్తి, రేపు చేస్తాడనే నమ్మకం మాకు లేదు, ప్రజలకు అసలే లేదు. అధికార గర్వం ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించానని చెప్పుకోవడం తప్ప, కామారెడ్డి కోసం ఆయన సాధించిన ఘనత ఒక్కటీ లేదు. అధికార అహం నెత్తికెక్కితే చిన్న, పెద్ద అనే వ్యత్యాసం ఉండదు. కేసీఆర్ అంతటి వాడే తన అహంకారంతో నేడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని గుర్తుంచుకోవాలి. ప్రజా సేవకులే గెలవాలి ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులు మృదు స్వభావులై ఉండాలి. వార్డులోని ప్రతి సమస్యను తమ ఇంటి సమస్యగా భావించి పరిష్కరించే వారికే ప్రజలు పట్టం కట్టాలి. అభివృద్ధికి ఓటు వేయండి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే సమన్వయ లోపంతో అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రతి ఒక్కరూ ఆలోచించి, అభివృద్ధిని కోరుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలి. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ స్వర్ణయుగం. మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం



నడుస్తోంది. రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ఆరు గ్యారంటీలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. రైతు భరోసా రైతులకు ఎకరాకు రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారు. ఉద్యోగ నియామకాలు: గత రెండేళ్లలో దాదాపు 51,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల ఆశాజ్యోతిగా నిలిచారు. మైనారిటీ సంక్షేమం కోసం మైనారిటీల విద్య, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అభివృద్ధి కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలిఅని అజారుద్దీన్ ప్రజలకు పిలుపునిచ్చారు. నేరేళ్ల శారద మాట్లాడుతూ నాడు ఇందిరమ్మ పాలనలో మహిళలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, నేడు తెలంగాణలో మళ్ళీ అభయహస్తం గ్యారంటీల ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో మహిళల ఆర్థిక, సామాజిక భద్రతను చాటుతోంది. అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రమాబాయి త్యాగం మరువలేనిది

– మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు ఆధ్వర్యంలో రమాబాయి 128వ జయంతి వేడుకలను నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 07.02.2026 భారతదేశ సామాజిక చరిత్రలో బీఆర్ అంబేద్కర్ పేరు ఎంతటి విప్లవాత్మకమో, ఆయనకు నీడలా నిలిచిన మహిళ రామభాయి అంబేద్కర్ పాత్ర అంతే గొప్పది. నేడు రమాబాయి జీవితాన్ని కేవలం అంబేద్కర్ భార్య అనే పరిధిలో కాకుండా, ఒక త్యాగమూర్తి, అవగాహన గల భార్య, సామాజిక మార్పుకు మౌన సైనికురాలుగా చూడాల్సిన అవసరం ఉంది. రామభాయి ఒక సాధారణ మహిళ కాదు, చదు వులు లేని గ్రామీణ నేపథ్యానికి చెందిన మహిళ. చిన్న వయసులోనే వివాహం, పేదరికం, కుటుంబ బాధ్యతలు ఇవన్నీ ఆమె జీవితాన్ని కఠినతరం చేశాయి. కానీ ఆమెకు ఉన్న గొప్పతనం ఏమి టంటే, తన జీవితాన్ని భర్త లక్ష్యంతో ఏకం చేసు కోవడం. అంబేద్కర్ పోరాటం వ్యక్తిగతం కాదు. అది సమాజ విముక్తి పోరాటం. ఆ పోరాటాన్ని అర్థం చేసుకున్న భార్యగా రామభాయి గారు నిలిచారు సామాజిక రాజకీయ సందర్భంలో రమాబాయి పాత్ర అంబేద్కర్ కులవ్యవస్థ, అసమాన తలపై పోరాడుతున్న కాలంలో కుటుంబ జీవితం చాలా కష్టసాధ్యమైనది. నిరంతర ప్రయాణాలు, విదేశీ చదువులు, ఆర్థికఇబ్బందులు ఇవన్నీ రమాబాయి భుజాల మీదే పడ్డాయి. భర్త ఆలోచ నలకు భరోసాగా




నిలిచింది డాక్టర్ అంబేడ్కర్ సామాజిక రాజకీయ సాంస్కృతిక విప్లవానికి రమాబాయి త్యాగమే బలమైన పునాది. ఆమె జయంతి సందర్భంగా, ఆమెను స్మరించు కోవడం అంటే కేవలం పూలు వేయడం కాదు, ఆమె విలువలను మన జీవితాల్లో అమలు చేయ డమే నిజమైన నివాళి. ఈ కార్యక్రమంలో రామస్వామి పెరియర్ క్యూ న్యూస్ జిల్లా నాయకుడు జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్‌కుమార్ మండల నాయకులు వార్డు సభ్యులు ఎగదండి అర్జున్ దోసల శంకర్ గన్నే నాగరాజు తోపాటు నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతిర్లింగాల మహా పడిపూజా

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ ఫిబ్రవరి 07,(తెలంగాణ పత్రిక)

మాదాపూర్ లో ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతిర్లింగాల మహా పడి పూజా కార్యక్రమాన్ని మాదాపూర్‌లోని కుమ్మరి బస్తిలో శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి జ్యోతిలింగం, శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజా కార్యక్రమాలు శ్రీ ఆనందిచారి గురుస్వామి కరకమలములచే ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క పూజ కార్యక్రమానికి అన్నదాత ప్రభువులు శ్యాములేటి దంపతులు చంద్రయ్య, లక్ష్మమ్మ అన్నదాత ప్రభువులుగా సేవలందించారు. ఈ పూజ కార్యక్రమానికి భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారని పూజ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజ



కార్యక్రమంలో శ్యామ్ లేటి రాజేష్, శ్యామ్ లేటి అభిలాష్,యాదగిరి, గడ్డ కుమార్, భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించారు

## అమరచింత అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటెయ్యండి

– రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి కత్తి వెంకటస్వామి



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఓటు వేసి ఆదరించాలని రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి కత్తి వెంకటస్వామి అమరచింతలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో ముందు వరుసలో ఉందని ప్రతి ఓటరు మహాసేయులకు నాయకులు కార్యకర్తలు ప్రజలకు పార్టీ చేసిన అభివృద్ధి పనులను వారికి వివరించాలని ఆయన సూచించారు అమరచింత మున్సిపాలిటీలో 10 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవశం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల పార్టీగా కొనసాగుతుందని ఘర్షణ వైఖరి వద్దని ప్రతి ఒక్కరూ అమరచింత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు సూచించారు అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ నందిమల్ల సర్పంచ్ రాజేందర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుడి పై దాడి.

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7

గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యుడి పై దాడి జరిగిన ఘటన శనివారం నాడు కోటగిరి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా తెలిపారు. కోటగిరి మండల కేంద్రంలోని ఏడవ వార్డు కాలనీలో ఒక వ్యక్తి ఇంటి కొరకు మంచినీటి కులాయిని గ్రామపంచాయతీ అనుమతి లేకుండా కనెక్షన్ ను తీసుకోవడం జరిగిందన్నారు. సమాచారం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సిబ్బంది ఆ కనెక్షన్ ను తొలగించడంతో కొంతమంది వ్యక్తులు అది మనసులో పెట్టుకొని గ్రామపంచాయతీ సమావేశంలో ఉన్న ఒక పాలకవర్గ సభ్యుడికి అసభ్యకరంగా మాట్లాడి అయిన పై దాడి చేయడం జరిగిందన్నారు. పాలకవర్గ సభ్యుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు.

## అక్రమ సిలిండర్లను వాడుతున్న వాణిజ్య సంస్థ దాడి చేసి పట్టుకున్న అధికారులు






కామారెడ్డి ,ఫిబ్రవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాసహాయ పౌర సరఫరాల అధికారి డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లైస్)లతో కూడిన రెండు ప్రత్యేక అమలు బృందాలు శనివారం కామారెడ్డి పట్టణం లింగంపేట ప్రాంతాలలోని వివిధ వాణిజ్య సంస్థలపై దాడులు నిర్వహించాయి. తనిఖీల సమయంలో, పలు వాణిజ్య సంస్థలు గృహ వినియోగానికి కేటాయించిన ఎల్పీజీ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు గుర్తించబడింది. ఇది పెట్రోలియం ఉత్పత్తులు (సరఫరా ,పంపిణీ నియంత్రణ) కంట్రోల్ ఆర్డర్ నిబంధనలకు, అలాగే అత్యవసర వస్తువుల చట్టం, 1955 లోని సెక్షన్ 6 ఏ కు విరుద్ధం. దీని నేపథ్యంలో 24 కేసులు నమోదు చేయబడగా, 49 గృహ ఎల్పీజీ సిలిండర్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. గృహ ఎల్పీజీ సిలిండర్ల అక్రమ వినియోగం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలగడమే కాకుండా ప్రజా భద్రతకు కూడా తీవ్రమైన ముప్పు ఏర్పడుతుంది. ఇటువంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు కొనసాగించబడతాయి మరియు జిల్లాలో అవసర వస్తువుల అక్రమ మళ్లింపును అరికట్టేందుకు అమలు చర్యలను మరింత కఠినతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## దోమకొండలో గుండెపోటుతో బండి మల్లయ్య మృతి

కామారెడ్డి ,ఫిబ్రవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రానికి చెందిన బండి మల్లయ్య (85) శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన స్థానిక సాయిబాబా ఆలయంలో పూజారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు దోమకొండలో నిర్వహిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు, కుమారుడు బండి స్వామి తెలిపారు.

## గడ్డపోతారం: బీఆర్ఎస్ రోడ్ షోకు భారీ స్పందన



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక

గడ్డపోతారం మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది.రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి పటాన్చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి రోడ్ షో, ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## ఎన్నికల్లో పోటీ చేయను: జగ్గారెడ్డి సంచలన వాక్యాలు




సంగారెడ్డి ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) న్యూస్..

టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మరోసారి సంచలన వాక్యాలు చేశారు తాను ఎన్నికల్లో పోటీ చేయనని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి నుంచి పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే. గతంలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి నుంచి తాను మళ్ళీ పోటీ చేయనని తెలిపారు. శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ.. అసలు ఎన్నికల్లో తాను పోటీ చేయనని స్పష్టం చేశారు. వచ్చి ఎన్నికల్లో తన భార్య నిర్మలరెడ్డిని పోటీ చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా తమ ప్రభుత్వం హామీలు నెరవేరుస్తుందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఎక్కడ ఏమి జరిగినా సంగారెడ్డిలో మాత్రం మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని జగ్గారెడ్డి తెలిపారు.

## సీఎం కప్ కబడ్డీ పోటీల్లో పోతంగల్ జట్టు ద్వితీయ స్థానం.




పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7.

బాన్సువాడ నియోజకవర్గంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతంగల్ పూర్వ విద్యార్థులు కబడ్డీ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని గెలుపొందారు. కప్పును వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా బాన్సువాడ స్థానిక నాయకులు చేతుల మీదుగా విద్యార్థులకు కప్పుతో పాటు మెమొంటోస్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ టీం లీడర్ దత్తు టీం సభ్యులు పాఠశాల పిఈటిలు స్థానిక నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రైవేటీకరణను ఆపాలి నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలి

- రైల్వే ఉద్యోగస్తులు , కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు ఫిబ్రవరి 12 న సమ్మెలో పాల్గొనాలి.
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు పిలుపు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7

రైల్వే స్టేషన్ వద్ద సీఐటీయూ నిరసన. దేశ వ్యాప్తంగా రైల్వే వ్యవస్థను మానిటిజేషన్ పైప్ లైన్ పేరుతో ఉద్యోగస్తులను, కార్మికులను, కాంట్రాక్టు కార్మికులను ప్రైవేటు రంగాలకు అప్పజెప్పి ప్రయత్నం చేస్తున్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఒక తాటి మీదిగా వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్న బిజెపి విధానాలకు ప్రతి కార్మికుడు క్షుణ్ణంగా తెలుసుకొని కార్మికులకు నష్టదాయకంగా ఉన్న కోడ్ లను రద్దు చేయాలని అన్నారి. ఉద్యోగ భద్రత కోసం, జీతాల పెంపుదల కోసం, ఈఎస్ఐ, కనీస సౌకర్యాల అమలు కోసం, చేస్తున్న కార్మిక వర్గ పోరాటాలన్నీ నిర్వీర్యం చేస్తూ కార్మికులను బానిసలుగా చేసి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . దేశవ్యాప్తంగా నేడు



రైల్వేస్టేషన్ల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం జరుగుతున్న సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ, సిఐటియు పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, సిఐటియు నాయకులు విజయ్, దుర్గమ్మ, రామ్ కోటి, మంగీలాల్, సాయి ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే అందరికి సమన్యాయం





- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపాలి
- మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో డాక్టర్ వైడపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 ఫిబ్రవరి

ఇందిరమ్మ రాజ్యంలోనే పల్లెలు పట్టణాలు బాగుచేయాలనే లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు.పట్టణంలో శనివారం మెదక్ పట్టణంలోని 5,7,20,10,27 వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించారు. 5వ వార్డులో తమపార్టీ అభ్యర్థి గా రాగి అశోక్ ను 20 వార్డులో తమపార్టీ అభ్యర్థి గా మొహమ్మద్ మన్సూర్ అహ్మద్ 10 వార్డులో చింతల లక్ష్మీ స్వరాగిణి 7 వార్డులో తమపార్టీ అభ్యర్థి గా శహన్స అంజద్ భాయ్ 27 వార్డులో తమపార్టీ అభ్యర్థి గా అయితారం లలిత అనంతరం ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు మర్చిపోలేదన్నారు. మెదక్ పట్టణం అభివృద్ధి చెందాలంటే అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలి

- రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి07:(తెలంగాణ పత్రిక):

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా వోడ్నాల రాజశేఖర్ హాజరై, మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానం అమలు చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని,పిఆర్ సి ను కమిటీని నివేదికను బర్గతం చేయాలని,పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలని,టెట్ రద్దు అంశాన్ని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తామని, జిపిఎఫ్ వెంటనే వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం ఆర్థికపరమైన అంశాలు నెరవేర్చకపోతే, రాష్ట్ర రాజధానిలో ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జలా సిద్దు, రాష్ట్ర బాధ్యులు దుబాషి భాస్కర్, దేశ్ భాస్కర్, చల్లా లక్ష్మణ్,రంగారెడ్డి,ఆర్వి రామారావు,వెంకటస్వామి, జిల్లా కోశాధికారి మంగ నర్సిములు,సప్న శ్రీ,రేఖ సుజాత,ఉమాదేవి,భాగ్య, సాగరిక, అర్చన,రామచందర్, చక్రవర్తి,నాగిరెడ్డి,ఈగ కృష్ణ మూర్తి, పోచయ్య, మెట్టు శేఖర్,నాయన నరేందర్, రాజు, యాదగిరి,




కొలవేణు, దుర్గాప్రసాద్, ప్రసాద్ రెడ్డి, బిక్షపతి,సంతోష్,అల్లం ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ అభివృద్ధి జరగకపోతే పదవికి రాజీనామా


- 7వ వార్డు బీజేపీ అభ్యర్థి సింగారపు సత్యనారాయణ గుప్త సంచలన అఫిడవిట్

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీ 7వ వార్డు బీజేపీ అభ్యర్థి సింగారపు సత్యనారాయణ గుప్త రాజకీయాల్లో జవాబుదారీతనానికి నూతన దిశ చూపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా, రూ. 100 నాన్‌జుడీషియల్ స్టాంపు పేపర్‌పై అఫిడవిట్ సమర్పించి ప్రజల ముందుకు వచ్చారు. గెలిచిన అనంతరం రెండు ఆర్థిక సంవత్సరాల్లో వార్డు అభివృద్ధి, సంక్షేమ హామీలు నెరవేర్చలేకపోతే తన కౌన్సిలర్ పదవికి తక్షణమే రాజీనామా చేస్తానని అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు: ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో అవినీతికి తావు లేకుండా, ప్రభుత్వ ఫీజులకే అనుమతులు ఇంటి నంబర్లు, మున్సిపల్ అసెస్మెంట్ సమస్యలకు ఉచిత పరిష్కారం ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీవరద నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం ప్రతి ఇంటికి తాగునీరు, కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణం ఉచిత వాటర్ ప్లాంట్లు, CSR నిధులతో సీసీ కెమెరాల ఏర్పాటు ఖాళీ ప్రభుత్వ స్థలాల్లో పార్కులు, ఓపెన్ జిమ్‌లు, నర్సరీల అభివృద్ధి కుల, మత భేదాలు లేకుండా ప్రజలందరికీ సమాన సంక్షేమం 18 ఏళ్లు



నిండిన అర్హులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు ఈ సందర్భంగా సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నా లక్ష్యం. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నా వార్డు రూపురేఖలు మారుస్తాను. అది సాధ్యం కాకపోతే పదవిలో ఉండే నైతిక హక్కు నాకు ఉండదు" అని తెలిపారు. వార్డు అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.


भारतीय गैर न्यायिक
एक सौ रुपये
Rs. 100
ONE HUNDRED RUPEES
रु. 100
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
BU 654904

# 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**- కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి**

**- సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్**

కామారెడ్డి ,ఫిబ్రవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ లు పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో పని చేయాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. అలాగే ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్లు తడ్వాయి శ్రీనివాస్, నర్సింగరావు పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని సూచించారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి చిన్న తప్పిదానికి కూడా అవకాశం లేకుండా విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు మరియు అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్ధవంతంగా నిర్వహించే ందుకు అవసరమైన అవగాహన కౌంటింగ్ సిబ్బందికి కల్పించబడిందని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పై దాడి సత్యానికి శిక్ష

**- ఎన్నికల వేళ జర్నలిస్టుల పై దాడి.**

**- నిజం చూపించడమే నేరమా**

కోదాడ:ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక)




కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా డబ్బు పంపిణీ జరుగుతున్న దృశ్యాలను వీడియోల రూపంలో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై అభ్యర్థుల అనుచరులు దాడికి పాల్పడిన ఘటన పట్టణంలో శనివారం కలకలం రేపింది. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు పంపిణీ చేస్తున్న దృశ్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో జర్నలిస్టులు వీడియోలు తీస్తుండగా, అడ్డుకునేందుకు కొందరు దుండగులు దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారు. ఈ దాడిలో పలువురు జర్నలిస్టులు గాయపడ్డారు.ఈ ఘటనకు నిరసనగా బాధిత జర్నలిస్టులు కోదాడ పట్టణం లో శాంతియుత ర్యాలీ నిర్వహించి,జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో సి ఐ ,డి ఎస్పీ కి వినతి పత్రాన్ని అందించి ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు అని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఎన్నికల వేళ జర్నలిస్టులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# పిల్లల రక్షణ వ్యవస్థ బాలల పై లైంగిక వేధింపులు ప్రత్యేక వర్క్‌షాప్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 07



మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి. నీలిమ గారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు ప్లాన్ ఇండియా సంయుక్తంగా నేడు అనగా తేదీ 7.2.2026 న మెదక్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో పిల్లల రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, అలాగే బాలలపై లైంగిక వేధింపులు, లింగ ఆధారిత హింస బాధితులకు న్యాయసేవలు సులభంగా అందేలా చేయాలనే లక్ష్యంతో POCSO చట్టంపై మరియు లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ బలోపేతం పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో NALSA యొక్క Child Friendly Legal Services for Children Scheme 2024 కింద LSUC బాధ్యతల పై ప్రత్యేకంగా చర్చించారు. LSUC అమలులో ఎదురవుతున్న ప్రస్తుత సవాళ్లను ప్రస్తావిస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర, బాధిత బాలలకు నష్టపరిహారం మరియు పునరావాస మద్దతు అందించే విధానాలు, బాలల సంక్షేమ సంఘం సంరక్షణ బాధ్యతలు, అలాగే, పోలీస్, DCPU, CWC, JJB మరియు న్యాయ సేవాధికార సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ శ్రీమతి రుబీనా ఫాతిమా గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు గారు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య గారు, గవర్నమెంట్ ప్లీడర్ రామారావు గారు, CWC సభ్యులు ఉప్పలయ్య హాజరయ్యారు. అలాగే DLSA సూపరింటెండెంట్ నాగరాజు గారు, ప్యానెల్ న్యాయవాదులు, LADCs అడ్వకేట్లు, DCPU , సఖి మరియు భరోసా కేంద్రాల లీగల్ అడ్వైజర్లు, PLV లు, ప్లాన్ ఇండియా ప్రాజెక్ట్ లీడ్ శ్రీ సుదీర్ కుమార్ రాయి గారు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాహుల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్, సోషల్ వర్కర్లు మంజుల, రవి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం బీఆర్ఎస్ పార్టీకి జన నీరాజనం

**- కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

ఆమనగలు ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక



రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆరవ వార్డు పత్య నాయక్ మూడో వార్డు అంజలి రమేష్ గెలిపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం చేపట్టిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్. మూడవ వార్డ్ కౌన్సిలర్ అంజలి రమేష్, ఆరో వార్డ్ కౌన్సిలర్ పత్య నాయక్ ప్రజలతో ఇంటింటి ప్రచారంలో పాల్గొని స్థానిక ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ప్రజల అభివృద్దే లక్ష్యమని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ఆమనగల్ పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వమే పరిష్కరించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు. ఆమనగల్ పట్టణ అభివృద్ధి కోసం అనుభవం ఉన్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థుల ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో 3.6 కాలనీ ప్రజలు, మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్ రావు, మాజీ వైస్ ఎంపీపీ వీరయ్య, సర్పంచులు శీను నాయక్, రామ్ చందర్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహార యాత్రకు వెళ్లిన పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు




పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 07:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారయాత్ర తరలి వెళ్లారు. పీఎంశ్రీ పథకంలో భాగంగా హైదరాబాద్ వెళ్లారు. గోల్కొండ కోట,నెహ్రూ జూలాజికల్ పార్క్ తదితర ప్రాంతాలను సందర్శించారు. సుమారు 250 మంది విద్యార్థులు నాలుగు బస్సుల్లో బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మహేశ్వర్ ఉపాధ్యాయులు అంజ గౌడ్ ,ప్రవీణ్,యాదయ్య,కృష్ణ కాంత్, మోహన్ రావు,ఇందిర, నాగరాజు,అనిల్ కుమార్, శ్రవణ్, శ్రీహరి ,రవికాంత్, రజిత,సుభాష్ శోభ, శ్రీను, నందిని, తదితరులు విహారయాత్రకు వెళ్లిన వారిలో ఉన్నారు.

## పాదయాత్ర శివ స్వాములకు వాటర్ బాటిల్ పంపిణీ

**- జంగారెడ్డి పల్లి సర్పంచ్ పసుల మల్లేష్**



ఆమనగల్లు ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామ రూటు మార్గం నుంచి పాదయాత్రగా బయలుదేరుతున్న శివ స్వాములకు ప్రతిరోజు వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరుగుతుందనీ జంగారెడ్డి పల్లి సర్పంచ్ పసుల మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పసుల మల్లేష్ మాట్లాడుతూ ఈరోజు సంగారెడ్డి జిల్లా నాగ్వార్ మండలం పుల్కల్ గ్రామం నుండి 14 సంవత్సరాలు గా పాండు మాణిక్యం గురు స్వామిపాదయాత్ర చేస్తూ మా గ్రామం నుండి ప్రతి సంవత్సరం వెళ్తుంటారాన్నారు. ఈ సందర్భంగా స్వాములందరికీ దాహార్తిని తీర్చేందుకు వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమం చేశామన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా జంగారెడ్డి పల్లి గ్రామంలో ఆరు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పాదయాత్రగా బయలుదేరుతున్న స్వాములకు వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పాదయాత్రగా వెళ్లే శివ స్వాములకు సామాన్యులకు మార్గమధ్యలో దాహార్తిని తీర్చేందుకు వాటర్ బాటిల్ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఉంటుందని పేర్కొన్నారు. శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అనుగ్రహం మా ఊరి పై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాలు జరుపుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.ద

## విద్యార్థులకు వైద్య పరీక్షలు.



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7,

కొడకండ్ల : మండల కేంద్రంలో ఏర్పాటైన బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ ఆధ్వర్యంలో బాలికల గురుకుల పాఠశాలలో సేవా దృక్పథంతో విద్యార్థులకు అతి తక్కువ ధరలో రక్త పరీక్షలు చేయంచడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కూమార్ పిల్లలు ఎనిమియా ప్రాబ్లెమ్ తో కొంత అసౌకర్యంగా ఉన్న విద్యార్థులకు చేయిస్తే బాగుంటుంద అనడంతో స్కూల్ నర్సింగ్ ఆఫిసర్ ఊహా బేబీ సమక్షంలో రక్త పరీక్షలును బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ సహకారంతో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈసీ సభ్యులు, రవి. చిలుసాని, గౌర వాధ్యక్షులు షేక్.అక్బర్, ఉపాధ్యక్షులు, నర్మెట మమతా రాణీ, కార్యదర్శి. పసునూరి. సురేష్ పాల్గొన్నారు

## శ్రీ రేణుకదేవి యేల్లమ్మ ప్రాంగణంలో అన్న ప్రసాదం



భిక్కనూరు ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల శ్రీ రేణుకాదేవి ఏల్లమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా భక్తులు అమ్మవారి కళ్యాణంకు పోసిన ఓడి బియ్యం వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు అనంతరం“అన్నప్రసాద“ కార్యక్రమం పెద్ద ఏత్తున గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ క్రమంలో పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి భక్తుల సైతం ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకొని“అన్న ప్రసాదం“ స్వీకరించి ఆనందం వ్యక్తపరిచారు.

## వృద్ధురాలి మృతి నరబలి అని పుకార్లు!

కామారెడ్డి ,ఫిబ్రవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లాలోని ఓ గ్రామంలో వృద్ధురాలిని నరబలి ఇచ్చారని పుకార్లు వ్యాపిస్తున్నాయి. దీంతో పోలీసులు విచారణ చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా లోని ఓ గ్రామంలో వృద్ధురాలి మృతిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. ఆమెను నరబలి ఇచ్చారని పుకార్లు వ్యాపించడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మాచారెడ్డి మండలం లోని ఓ గ్రామంలో ఇటీవల ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వకుండా హడావుడిగా అంత్యక్రియలు చేశారు. వారం రోజుల క్రితం ఈ ఘటన చోటు చేసుకోగా ఆమెను నరబలి ఇచ్చారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పోలీసులకు చేరడంతో వారు సైతం గ్రామానికి చేరుకొని పరిశీలించారు.

## మండల ఫర్టిలైజర్ కార్యవర్గం ఎన్నిక..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శనివారం రోజున ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా సుద్దాల వెంకట స్వామి, ఉపాధ్యక్షులుగా బి అశోక్, ప్రధాన కార్యదర్శిగా అరవింద్ కోశాధికారి గా పెంటయ్య సలహాదారులుగా పల్లె రాజు ఎన్నుకున్నారు ఎన్నికైన నూతన కార్యవర్గం రెండు సంవత్సరాల వరకు కొనసాగనున్నది.

## రగుడు చెక్‌పోస్ట్ వద్ద రూ. 2 లక్షల నగదు సీజ్

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 07



సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం భారీగా నగదు పట్టుబడింది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో రగుడు వద్ద ఏర్పాటు చేసిన ఎస్‌ఎస్టీ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జగిత్యాలకు చెందిన అనందుల శ్రీనాథ్ అనే వ్యక్తి తన కారులో తరలిస్తున్న రూ. 2,00,000 నగదును పోలీసులు గుర్తించారు. సదరు నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఎస్‌ఎస్టీ బృంద ఇన్‌చార్జ్ మీర్జా అఫజల్ అహ్మద్ బేగ్ పంచుల సమక్షంలో ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నట్లు సిరిసిల్ల టౌన్ ఇన్ స్పెక్టర్ కె. కృష్ణ తెలిపారు.

## సిరిసిల్లలో సమస్యలు ఉన్నాయి అనడానికి సిగ్గు ఉండాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్లలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రచారం. 17 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉండి సిరిసిల్లలో సమస్యలు ఉన్నాయి అనడానికి కేటీఆర్ కు సిగ్గు ఉండాలి. సొంత చెల్లిని ప్రేమించలేని, గౌరవించలేని కేటీఆర్ ప్రజలకు ఏం చేస్తాడు?కవిత అడిగిన ప్రశ్నలకు అయ్యా, బావ బావమరిది నోరు తెరవడం లేదు.

# ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

- అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
- పేదలకు ఇండ్లు కట్టిస్తే వారి గుండెల్లో పెట్టుకుంటారు అదే ఆశించి ప్రజాప్రభుత్వం పనిచేస్తుంది
- ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలి
- మున్సిపాలిటీ చైర్మన్గా పెండెం లక్ష్మి రామానందుకు అవకాశం కల్పించండి
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక



నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట లోని 24వ వార్డు 25వ వార్డ్ లో విస్తృతంగా పర్యటించి,ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,అభివృద్ధికి అండగా ఉండాలని 25వ వార్డు నర్సంపేట మునిసిపాలిటీ ప్రజానీకాన్ని కోరారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నర్సంపేట మున్సిపాలిటీలో నర్సంపేట పట్టణ అభివృద్ధిని పట్టించుకోలేదని,పట్టణంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని గత ప్రభుత్వ తీరుపై,తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. పెండెం లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి, మున్సిపాలిటీలోని సమస్యలను గుర్తించి రోడ్లు, తాగునీరు,డ్రైనేజీలు వ్యవస్థను మెరుగుపరచామని,ఇటీవల కోట్ల నిధులతో మున్సిపాలిటీ లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 25వ వార్డు ప్రజలు పెండం లక్ష్మీ రామనందును మున్సిపాలిటీ చైర్మన్గా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రకటించి నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాకుబ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ సభ్యులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ పిఎస్ రామంతాపూర్ లోని వాసవి నగర్ లో జరిగిన చోరీ కేసును 24 గంటలలో ఛేదించిన ఉప్పల్ పోలీసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక




ఉప్పల్ పిఎస్ పరిధిలోని రామంతపూర్ లో గల వాసవి నగర్ లో జరిగిన దొంగతనం కేసులు 24 గంటల్లో చేదించిన ఉప్పల్ పోలీసులు నిందితుడు పాత నేరస్తుడు శ్రీనివాస్ గౌడ్ అలియాస్ పళ్ళ రాఘవేందర్ ను అరెస్ట్, రిమాండ్ కి తరలింపు. 8.5తులాల బంగారు ఆభరణాలు, 60తులాల వెండి ఆభరణాలు స్వాధీనం ఉప్పల్ పిఎస్ లో ఉప్పల్ పీఎస్ ఇంచార్జి ఎసిపి, మల్కాజిగిరి ఎసిపి వెంకట్ రెడ్డి మీడియా సమావేశంలోఎసిపి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం ఉదయం వాసవి నగర్ లోని గుంటి మల్లమ్మ పనికి వెళ్ళిన సమయంలో వారి ఇంట్లోకి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి తాళాలు పగలగొట్టి బీరువాలోని ఎనిమిదిన్నర తులాల బంగారం, 60తులాల వెండి కొంత నగదు చోరీకి పాల్పడ్డాడు బాధితులు ఉప్పల్ పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది.ఉప్పల్ క్రైమ్ టీం సాంకేతిక ఆధారాలలో 24గంటల్లోనే నిందితున్ని గుర్తించి పట్టుకొని దొంగిలించిన సొమ్మును రికవరీ చేసుకోవడం జరిగింది ఇతను పాత నేరస్తుడు ఇంతకుముందు షాద్నగర్, నార్సింగి, అంబర్పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన చరిత్ర ఉంది తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని నిందితుడు చోరీలకు పాల్పడుతుంటాడు నిందితుడు శ్రీనివాస్ గౌడ్ అలియాస్ రాఘవేందర్ గౌడ్ ను రిమాండ్ కి తరలించడం జరుగుతుంది. 24 గంటల్లోనే కేసును చేదించిన ఉప్పల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులకు మల్కాజిగిరి ఎసిపి వెంకట్ రెడ్డి అభినందిస్తూ మల్కాజిగిరి సీపీ ఆదేశానుసారం బహుమానం అందచేశారు.

## తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను మార్చే దిశగా సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలు

సిరిసిల్ల ప్రతినిధి తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే శక్తిగా మారుతున్న సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలు రోజురోజుకు ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ యుహాత్మక అడుగులతో ముందుకుసాగుతున్నారు. ఎన్నికల సమరం తుది దశకు చేరుతున్న వేళ మూడు రోజులపాటు సిరిసిల్లలోనే మకాం వేసి పార్టీ శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. సిరిసిల్ల కేవలం మున్సిపాలిటీ ఎన్నికలకే పరిమితం కాదని, తెలంగాణ రాజకీయాలకు దిశానిర్దేశం చేసే ఎన్నికగా మారుతుందని కేటీఆర్ స్పష్టం చేసినట్లు సమాచారం. ప్రతి వార్డు, ప్రతి బూత్‌ను లక్ష్యంగా చేసుకుని పక్కా వ్యూహంతో ముందుకెళ్తున్నారు. అభ్యర్థులు, ఇన్‌చార్జీలు, పార్టీ ముఖ్య నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికల గెలుపే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. మూడు రోజుల మకాం సందర్భంగా కేటీఆర్ వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలతో ప్రత్యక్షంగా మాట్లాడనున్నారు. బూత్ మేనేజ్‌మెంట్, ఓటర్లను చేరువయ్యే విధానం, ప్రచార వ్యూహాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు. గతంలో సిరిసిల్ల అభివృద్ధికి తీసుకొచ్చిన పథకాలు, చేసిన పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇస్తున్నారు. ఇటీవల రాజకీయంగా సిరిసిల్ల కేంద్రంగా సాగుతున్న పరిణామాలపై కూడా కేటీఆర్ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను గమనిస్తూ, వాటికి ధీటుగా ప్రతివ్యూహాలు అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యంగా యువత, మహిళలు, కార్మిక వర్గాన్ని ఆకట్టుకునే అంశాలపై ప్రచారాన్ని మరింత వేగవంతం చేయనున్నారు. కేటీఆర్ సిరిసిల్ల మకాం రాజకీయంగా కీలకంగా మారడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. మరోవైపు, ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపుతాయనే చర్చ అన్ని పార్టీల్లోనూ జోరుగా సాగుతోంది. సిరిసిల్లలో గెలుపు సాధిస్తే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్‌కు కొత్త ఉత్సాహం వస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక ఎన్నికలు కాకుండా, తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నికలుగా మారుతున్న తరుణంలో కేటీఆర్ తీసుకుంటున్న యుహాత్మక అడుగులు ఆసక్తికరంగా మారాయి. రాబోయే రోజుల్లో సిరిసిల్ల రాజకీయ వేడి మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

## మానేరు వాగులో అక్రమ ఇసుక రవాణా రోడ్డును తొలగించిన పోలీసులు...

- ప్రకృతి వనరుల సంరక్షణే పోలీసుల లక్ష్యం...



వీణవంక ప్రతినిధి,ఫిబ్రవరి 7( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలో మానేరు తీర గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా దారులకు, అడుగడుగునా మెరుపు దాడులు నిర్వహిస్తూ, అక్రమ ఇసుక దారులకు వీణవంక పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. ట్రాక్టర్ యజమానులపై ఉక్కు పాదం మోపుతూ, పలు సెక్షన్ల కింద కేసులను నమోదు చేస్తున్నారు. శనివారం పోలీసులు పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులోని మానేరులో అక్రమ ఇసుక రవాణా దారులు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక రోడ్డును, పైపులను జెసిబి సహాయంతో పోలీసులు తొలగించారు. అనంతరం ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ.. మానేరు తీర గ్రామాలను ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలించినట్లయితే, వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయబడ తాయని, ప్రకృతి వనరులకు విఘాతం కలిగించే వారిపై, కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పటాన్చెరు ఔటర్ రింగ్ రోడ్డు పై ప్రమాదం ఇద్దరి మృతి



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ఔటర్ రింగ్ రోడ్డుపై పోచారం వద్ద ప్రమాదం ఇద్దరి మృతి. మొత్తం కారులో 6 మంది ప్రయాణిస్తుండగా అదుపుతప్పి ఔటర్ రింగ్ రోడ్డు పై నుండి కింద పడ్డ కారు. అక్కడికక్కడే ఇద్దరు మృతి,మృతులు మౌనిక( 36) నవీన్( 30),నలుగురికి తీవ్ర గాయాలు.వీరితోపాటు ఒకటిన్నర సంవత్సరాల బాబు అగస్త్య ఎడమ కాలికి గాయాలు. గాయపడిన వారికి పటాన్చెరు ధ్రువ హాస్పిటల్ లో చికిత్స,జూ పార్క్ నుండి బౌరంపేట్ వెళ్తున్న కారు, బౌరంపేట సింహపురి కాలనీ నివాసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పటాన్చెరు పోలీసులు.